వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 22, నవంబర్ 2023 16 పేజీలు





## ముస్లింల సంక్షేమానికి..
# బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి



- మైనార్టీ గురుకుల ఏర్పాటు ఘనత బిఆర్ఎస్‌దే
- కాంగ్రెస్ నేతల మాటలను నమ్మి మోసపోవద్దు
- ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో హోంమంత్రి మహమూద్ అలీ

9లో...




2లో..

- ఓరుగల్లు ట్రైసిటి అభ్యర్థులకు తప్పని తిప్పలు
- బినామీల భూకబ్జాలు నీడలా వెంటాడుతున్నాయా..?
- దళిత బందు, డబుల్‌బెడ్రూం ట్రబులౌతుందా..?
- ప్రత్యర్థి పార్టీలకు కలిసొచ్చేనా..?

# గులాబీలో.. గుబులు

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

ఓరుగల్లు నగర ట్రైసిటి గులాబి అభ్యర్థులకు ప్రజల నుండి నిరసన సెగలు తప్పడం లేదు. ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ ప్రభుత్వం మీద ఉన్న ప్రజావ్యతిరేకతతో పాటు గతంలో గులాబి ఎమ్మెల్యేల పేరు చెప్పి ఓరుగల్లు నగరంలో కోట్ల విలువైన భూములను బినామీలు కబ్జా చేసిన ఘటనలు కొకొల్లలుగా ఉన్నట్లు నగరంలో చర్చ జరిగిన విషయం తెలిసిందే.అంతేగాకుండా సీఎం కేసిఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళితబందు, డబుల్‌బెడ్ రూం ఇండ్ల పథకాలు అభ్యర్థులకు ట్రబుల్ ఇస్తున్నాయా..? అంటే నిజమే అని ప్రజల నుండి వచ్చే వ్యతిరేకతే ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. పథకాలు మంచివే అయినా అర్హులైన లబ్ధిదారులకు అందలేదని, ఇల్లులేని నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు గత రెండు పర్యాయాలు హామీలు ఇచ్చినప్పటికి ఆ హామీలు నెరవేరలేదని ఇల్లు లేని నిరుపేదలు గులాభి పార్టీపై గుర్రుమీద ఉన్నారు. కాగా ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థులకు ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ శ్రేణులకు అడుగడుగున నిరసన సెగలు నెరవేరడంతో గులాభీ అభ్యర్థుల్లో గుబులు నెలకొంది. కాగా గతంలో నగర ఎమ్మెల్యేల పేర్లు చెప్పి కొందరుభూకబ్జాదారులు ప్రభుత్వ అసైన్డ్ భూములను కాజేయడమే కాకుండా ప్రైవేటు వ్యక్తుల భూములను సైతం పంచాయతీ పెట్టించి దౌర్జన్యంగా లాక్కొన్న సంఘటనలు వీడని నీడలా

- నిజాయితీకి నిలువెత్తు రూపం రెడ్యానాయక్
- మాట తప్పేది లేదు.. మడమ తిప్పేది లేదు
- ప్రతి గ్రామంలో పేరుపెట్టి పిలిచే చనువు




# కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో... కలపాలి

వివరాలు 16లో..

*మరిపెడ, నవంబర్21,ప్రభాతవార్త*

వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ సరిపోతుందన్న కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో కలుపాలని ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల షెడ్యుల్ విడుదలైన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మరిపెడ మండలకేంద్రంలోని బిఆర్ఎస్ అభ్యర్థి రెడ్యానాయక్ గెలుపును కోరుతూ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ 60ఏళ్ల కలను సాకారం చేసి గోదావరి జలాలతో డోర్నకల్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసి యెటా రెండు పంటలు పండించే విధంగా కష్టపడిన నాయకుడు మీ రెడ్యానాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి అసలు నష్టం చేసింది కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణను ఆంధ్రాలో కలిపింది కాంగ్రెస్ పార్టీయే అని ధ్వజమెత్తారు. ఆరు నూరైనా అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీ అని జోస్యం చెప్పారు. కాంగ్రెస్‌ను నమ్మితే అభివృద్ధి అదోగతిపాలౌవుతుందన్నారు. డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధికి సోపానమని, నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే తిరిగి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా చేసి అభివృద్ధిని చూపించామన్నారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణను సాదించుకొని 33జిల్లాలు చేసుకున్నామన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 20వేల ఏకరాలకు పొడుపట్టాలు ఇచ్చామన్నారు. రైతుబంధును రూ.16వేలకు పెంచుతామని, ఆసరా



8లో..

## రాష్ట్ర అభివృద్ధి ప్రధాత...
# కేసీఆర్



- గ్రామాలకు ధీటుగా తండాల అభివృద్ధి
- కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలు నమ్మొద్దు...
- గత పాలకుల పాలనను మరవద్దు...
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన అభివృద్ధి ప్రధాత ముఖ్యమంత్రి కేసిఆర్ అని పాలకుర్తి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం ఎన్నికల

2లో..

## పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ.....
# చర్యలు

8లో..



**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరిగే విధంగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల

# గులాబిలో గుబులు

మొదటి పేజి తరువాయి :

ప్రస్తుత అభ్యర్థులను వెంటాడుతున్నాయా అంటే అది అక్షరాల నిజమే అనే విమర్శలు నగర ప్రజల నుండి వెల్లువెత్తుతున్నాయి. గత రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న నగగ గులాభి ఎమ్మెల్యేపై ఉన్న వ్యతిరేకతను ప్రత్యర్థి పార్టీలైన కాంగ్రెస్, బిజెపి పార్టీ అభ్యర్థులు కలిసొచ్చేనా అనే చర్చ నగరంలో కొనసాగుతుంది.

**- కాంగ్రెస్‌లో కోవర్టులు...**

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూల పవనాలు వీస్తుండటం ఒక్కసారి కాంగ్రెస్ గ్రాఫ్ పెరగడం ఆ ప్రభావం ఓరు గల్లులో సైతం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నప్పటికి ఇక్కడ పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులకు కోవర్టుల బెడద తప్పడం లేదనే చర్చ జోరందుకుంది. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు కాంగ్రెస్ నేతలను వారికి డబ్బు ఎరచూపి కోవర్టులుగా మార్చుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల బలహీనతలను తమకు తెలియ జేయాలని తాము గెలిచాక బిఆర్ఎస్‌లో చేర్చుకొని పదవులు కట్టబెడుతామని ఆశచూపుతున్నారని కాంగ్రెస్ అభ్యర్థుల్లో కలవరం మొదలైంది.

**- నగరంలా వరదా పారుతున్న డబ్బు.. మద్యం....**

కాగా పలు పార్టీల అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా కుల సంఘాలను ఓటర్లను ఆకట్టుకోవడానికి ఇప్పటికే కోట్ల రూపాయలను ఖర్చు పెడుతూ పోటా పోటిగా మధ్యాన్ని అందిస్తూ ఆత్మీయ సమ్మే ళనాల పేరుతో మద్యం డబ్బు పంచుతూ ఎన్నికల నిబంధనలు అభ్యర్థులు ఉల్లంఘిస్తున్నప్పటికి చర్యలు చేపట్టాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే చర్చ జోరందుకుంది. కాగా ఈ నెల 30న జరుగు ఎన్నికల్లో ఓటర్లు అధికార బీఆర్ఎస్ పార్టీని ఆధరిస్తారా? లేక ప్రతిపక్షాలైన కాంగ్రెస్, బిజెపిలను ఆదరిస్తారా...? వేచి చూడాల్సిందే.

# రాష్ట్ర అభివృద్ధి ప్రధాత ముఖ్యమంత్రి కేసిఆర్

మొదటి పేజి తరువాయి :

ఎన్నికల ప్రచారంలో భాగంగా కొడకండ్ల మండలం రేగుల తండాలో ఎర్రబెల్లి ప్రచార రథాన్ని ప్రారం భించారు. అడుగడుగున ప్రతి గ్రామంలో ఎర్రబెల్లికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆయా గ్రామాలన్ని గులాభిమయంగా, తెలంగాణ ఆట, పాటలతో మమేకమయ్యారు. రేగుల తండా గ్రామస్తులు టపాసులు పేల్చి ఘనంగా స్వాగతించారు. స్థానికులతో కలిసి సరదాగా సాంప్రదాయ నృత్యం చేశారు. ఈ సంద ర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లా డుతూ కేసిఆర్ ముందు తండాల పరిస్థితి ఏందీ? ఇప్పుడు పరిస్థితి ఎలా ఉందో ఆలోచన



చేయాలని, ఆనాడు తాగునీళ్ల కోసం ఎంత కష్టపడ్డారో చూడాలన్నారు. ఇవాళ తాగునీటి కష్టాలు లేవని, మిషన్ భగీరథ కార్యక్రమంలో ప్రతి ఇంటికి మంచి నీళ్ల ఇస్తున్నామన్నారు. 2009 కాంగ్రెస్ మేనిఫేస్టోలో తండాలను గ్రామ పంచాయతీలు చేస్తామని పెట్టిందని.. మరి చేసిందా అని ప్రశ్నించారు. సీఎం కేసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ రాష్ట్రం



సాధించిన తర్వాత అన్ని తండాలను గ్రామ పంచాయతీలు చేశారన్నారు. విద్య, ఉద్యోగాల్లో పదిశాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. రిజర్వేషన్లతో ఎంతో మంది గిరిజన బిడ్డలు డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారన్నారు. మళ్లీ కేసిఆర్ వస్తే గిరిజన బందు ఇస్తారన్నారు. గ్రామ పంచాయతీలు, కొత్తవి కట్టుకుంటున్నామని అలాగే ఎన్నికల్లో గెలువగానే ప్రతి రేషన్ కార్డు ఉన్నవారికి సన్నబియ్యం ఇస్తామని, గ్యాస్‌సిలెండర్ రూ.400 ఇస్తామన్నారు. మాట తప్పిన కాంగ్రెస్ పార్టీ ఒకవైపు ఉంటే.. మాట తప్పని కేసిఆర్ ఒకవైపు ఉన్నారన్నారు. మీరంతా సేవాలాల్, కొమురం బీం వారసులని, అందరు సరైన ఆలోచన చేసి ఓటు వేయాలని కోరారు.

**- దయన్న వెంటే ఉంటాం.. బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపిస్తాం...**

జనగామ జిల్లా కొడకండ్ల మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్న ఎర్రబెల్లి దయాకర్‌రావుకు రోజు రోజుకు ప్రజల మద్దతు పెరుగుతుంది. కాగా మండలంలోని వడ్డెరకాలనికి చెందిన ఆలకుంట్ల విజయ్, కుంచెం మోహన్, శివరాత్రి సోమయ్య, తదితర సుమారు వంద మందికి పైగా కాంగ్రెస్ కార్యర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి బిఆర్ఎస్ పార్టీ కండువాలు వేసి దయాకర్‌రావును సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

**-సొంత గూటికి చేరిన నేతలు...**

రాయపర్తి మండలంలోని, పాన్య నాయక తండా గ్రామపంచాయతీ పరిధిలో సొంతగూటికి చేరిన నునావత్ బాలాజీ నాయక్, నునావత్ శ్రీను నాయక్ టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్య క్షులు బాలాజీనాయక్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, శ్రీనునాయక్, గత కొన్ని రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీని కండువా కప్పుకోగా ఈరోజు తిరిగి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో తిరి సొంత గూటికి చేరుకున్నారు. తాము ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కోసం కృషి చేస్తామని తమలాగా వేరేవాళ్ల కూడా



కాంగ్రెస్ మాయమాటలు నమ్మి బీఆర్ఎస్ పార్టీని వీడవద్దని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పాన్యనాయక్, నాగపూరి అశోక్‌గౌడ్, ఎంపిటిసి భూక్య క్రాంతి, సర్పంచ్ భూక్య వెంకట్రాజం, భూక్య రవిపాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకలు

జూలపల్లి, ప్రభాతవార్త :

జూలపల్లి మండలం వడుకాపూర్ గ్రామంలో మంగళవారం రోజున పెద్దమ్మ తల్లి దేవాలయంలో ముదిరాజ్ కులస్థులు ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా ముదిరాజ్ జెండా ఎగరవేసి తమ కులదైవం అయినా పెద్దమమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ జూలపల్లి మండల అధ్యక్షులు జెట్టి సతీష్ మాట్లాడుతూ ఈ తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులందరూ కూడా ఐక్యమత్యంతో ఉండి తమ హక్కులను సాధించుకోవడానికి పాటు పడాలని, విద్య, ఉద్యోగం ఆర్థికం రాజకీ యంగా ఎదగాలని ముదిరాజ్ బిడ్డలందరూ కూడా ఉన్నత స్థాయికి రావాలని తమ జాతిని కాపాడుకోవడానికి ముదిరాజ్ బిడ్డలందరూ కంకణ బద్దులై తమ జాతి కోసం పనిచేయాలని తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులను అణిచివేతకు గురి చేస్తున్నారని, ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులను బిసిడి నుండి బీసీ ఏ గా జీవో ఇచ్చారని కానీ కొన్ని దుష్ట శక్తులు ఆ జీవోను అడ్డుకొని ముదిరాజులకు అన్యా యం చేశారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముదిరాజుల బిడ్డల భవిష్యత్తు బంగారు



మయం ఆవుతుందని అనుకుంటే ఇంకా అందకారం అయిందని తెలిపారు. ఈ తెలంగాణ ప్రభుత్వాన్ని ఎన్నోసార్లు వేడుకున్నా తమను లెక్క చేయలేదని దీనివల్ల మొన్న రాసిన గ్రూపు పరీక్షల్లో తమకు మెరిట్ మార్కులు వచ్చినా గాని ఉద్యోగాలు రాక తమ భవిష్యత్తును కోల్పోయారని ఆయన తెలియజేశారు. ఈ విధంగా మన మీద మన జాతి మీద దాడులు జరుగు తున్నాయి. కాబట్టి ఈ దాడులను ఎదుర్కోవాలంటే మనం ముదిరాజులు అంతా కూడా ప్రపంచవ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా ఐక్యమత్యంతో పోరాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ గ్రామశాఖ అధ్యక్షులు కనకట్ల స్వామి, కోశాదికారి తీగల రమేష్, డైరెక్టర్లు జెట్టి రాజయ్య, కనకట్ల శ్రీనివాస్, జెట్టి వెంకటేశం, ముదిరాజ్ కులస్థులు దావర్ల రాజయ్య, జెట్టి సంపత్, ముత్యాల కనకయ్య, కనకట్ల తరుణ్, జెట్టి సతీష్, ముదిరాజ్ కులస్థులు పాల్గొన్నారు.

## బ్యాలెట్ యూనిట్
# ర్యాండమైజేషన్ పూర్తి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః



సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ ని నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల నిర్వహణ జిల్లాకు అదనంగా కేటాయించిన 384 లు బ్యాలెన్స్ బ్యాలెట్ యునిట్‌లు 384 మొత్తం 768 బ్యాలెట్ యూనిట్‌లకు ర్యాండమైజేషన్ మంగళవారం సమీకృత కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధ్వర్యంలో నిర్వహించారు. గుర్తింపు పొందిన పార్టీల సమక్షంలో సిరిసిల్లకు 359 బ్యాలెట్ యూనిట్‌లు, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గంకు 325 బ్యాలెట్ యూనిట్‌లను కేటాయించారు.

# మహిళ సెలక్షన్ ట్రయల్స్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః

జిల్లా స్థాయి మహిళల కబడ్డి సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కబడ్డి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తిరుపతి ప్రకటనలో మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా తిరుపతి మట్లాడుతూ ఈ నెల 26న జిల్లా స్థాయి కబడ్డి సెలక్షన్ నిర్వహించడం జరుగుతందని వారిని డిసెంబర్ లో రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశన్ని క్రీడా కారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సెలక్షన్ ట్రయల్స్ పాల్గొనే వారు 75కిలలో బరవు ఉండాలని అన్నారు. పత్తిపాక వీది సిద్ధార్థా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మధ్యాహ్యం 2గంటలకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. క్రీడాకారులు గంట ముందు పిఈటి మదన్‌కు పేర్లను అందించగలరని అన్నారు.

# కల్వచర్లలో అవగాహన సదస్సు

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కల్వచర్ల గ్రామంలో ఎస్సై కటికే రవిప్రసాద్ ఆద్వర్యంలో ఎన్నికల నియమావళి గురించి ప్రజలకు, యువతకు మరియు రాజకీయ వ్యక్తులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అందరిని ఉద్దేశించి రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో అందరూ శాంతియుత వాతావరణంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా, ఎన్నికలు సజావుగా జరిగే విధంగా తోడ్పడాలని తెలిపారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా శాంతి భద్రతలను కొనసాగించుటకు అందరు సహకరించాలని తెలియజేసారు. ఎవరికైన అసాంఘీక కార్యకలాపాల గురించి తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారు.

# అనుమతి లేకుండా పోస్టర్లు అంతికించకూడదు

నర్సంపేట, నవంబర్ 21, ప్రభాతవార్త

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా పార్టీల అభ్యర్థుల గుర్తులు, ఫోటోలు అట్టించకూడదని స్థానిక ఎస్ఐ చరణ్ తెలిపారు. ప్రైవేటు సంస్థలు పాఠశాలల ప్రహారీ గోడల మీద విద్యుత్ స్థంబాలకు ఎలాంటి వాల్‌పోస్టర్లు అట్టించ కూడదని ప్రైవేటు వ్యక్తులకు సంబందించిన గోడలపై అతికిస్తే వారి అనుమతి తీసుకోవాల్సి ఉంటుం దన్నారు. ఎన్నికల నియమావళిని అందరు పాటించాలని తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

# చార్జింగ్ వాహనం బ్యాటరీ పేలి ఇల్లు దగ్ధం

**చుట్టు ప్రక్కల వారు అప్రమత్తం కావడంతో తప్పిన ప్రమాదం**

**సుమారు 3లక్షలు ఆస్థి నష్టం**

**ఫైరింజన్ వచ్చినా ఫలితం లేదు**

**ఫైరింజన్ పని చేయక పోవడంపై స్థానికుల ఆగ్రహం**





**మంగపేట నవంబర్21, ప్రభాతవార్త**

కమలాపురంలో విధ్యుత్ ద్విచక్ర వాహనం బ్యాటరీ పేలడంతో ద్విచక్ర వాహనంతో పాటు ఇల్లు కూడా పూర్తిగా దగ్ధమైంది. దీనితో ఎటువంటి ప్రాణాపాయం జరగక పోయినా సుమారు 3లక్షల వరకు ఆస్థి నష్టం జరిగినట్లు బాదితుడు వేమా సాంబశివరావు తెలిపారు. రాత్రి 9గంటల సమయంలో ఇంటికి వచ్చిన సా ంబశివరావు ఇంటి ముందు వాహనాన్ని పెట్టి నిద్రిస్తున్న సమయంలో సోమవారం అర్ధ రాత్రి సుమారు 1గంట సమయంలో వాహనం బ్యాటరీ పేలి వాహనంతో పాటు ఇల్లు కూడా పూర్తిగా దగ్ధమైందని బాదితుడు పేర్కొన్నారు. ఏటూర్‌నాగారం నుండి వచ్చిన ఫైరింజన్ పని చేయక పోవడంతో పెద్ద ఎత్తున ఆస్థి నష్టం జరిగి ంది. మంగపేట మండలంలోని కమలాపురం సినిమాహాల్ సమీపంలో ఉన్న వేమా సాంబశివరావు ఇంటి వద్ద రోజూ లాగానే బ్యాటరీ ద్విచక్ర వాహనం పెట్టి ఇంటిలో నిద్రిస్తున్నాడు ఆక్రమంలోనే అర్థ రాత్రి ఆతని ఇంటి ముందు ఉంటున్న అతని సోదరి సామ్రాజ్యం ఎదో పెద్ద శబ్ధం వినిపించడంతో బయటకు వచ్చి చూడటంతో సాంబశివరావు ఇంటిలో నుండి పోగలు వస్తుండటాన్ని గమనించిన ఆమె సాంబశివరావు ఇంటికి వెళ్ళి వారు లేపడంతో చుట్టు ప్రక్కల వారు లేచి నీళ్ళు పోశారు, మోటర్‌లు వేసి నీళ్ళు చల్లారు, ఏటూర్‌నాగారం ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేయగా వారు స్పందించారు. ఒక 2గంటల తర్వాత ఏటూర్‌నాగారం నుండి కమలాపురం చేరుకున్నారు. మంటలు ఎగిసి పడుతుండటంతో ఫైరింజన్ వాళ్ళు తీరూ వాటర్ కొడదామని చూస్తే నీళ్ళు రావడం లేదు. ఎందుకని అడగ్గా ఫైరింజన్‌ను వాడలేదు ఏవిధంగా వాడాలో కూడా తమకు చెప్పలేదని దీనితో ఏవిధంగా ఆపరేటింగ్ చేయాలో తెలియడం లేదని వారు తెలిపారు. అధి సాధ్యం కాక పోవడంతో స్థానికంగా ఉన్న మోటర్ నీటిని వారు పైపుల ద్వారా మంటలను ఆర్పడానికి ప్రయత్నం చేశారు. అయినా సాధ్య పడలేదు. చివరకు గ్రామంలోని వారు అక్కడకు చేరుకుని అందరూ కలిసి మంటలను ఆపేశారు. అప్పటికే ఇంటిలో ఉన్న సామాన్లు, ఇతర వస్తువులు పూర్తిగా కాలి బూడిదైపోయాయి ఇల్లు మొత్త ం పూర్తిగా కాలి పోయింది. ఉదయం ఎంఆర్ఐ కుమారస్వామి సంఘటనా స్థలానికి చేరుకుని అక్కడి పరిస్థితులను పరిశీలించారు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫైరింగ్ అధికారు లకు సమాచారాన్ని అందించారు. బాదితుడికి న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ఓటమి దిశగా నన్నపునేని..

**-నాయకులను కలుపుకుపోని నన్నపునేని**

**-నలుగురు కార్పొరేటర్లతో కాంగ్రెస్ అదిష్టానం రహస్య మంతనాలు**

**-బినామీ పేరుతో భూకబ్జాలు**

**-అభివృద్ధికి ఆమడ దూరంలో తూర్పు నియోజకవర్గం**

**-ప్రధాన నాయకులను పట్టించుకోని ఎమ్మెల్యే**



**ప్రభాతవార్తప్రతినిధి- వరంగల్:**

వరంగల్ తూర్పు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ రూటే సపరేటుగా ఉండటంతో ఓటమి దిశగా ప్రయణిస్తున్నాడనే వాదనలు గట్టిగా వినవస్తున్నాయి. గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన నరేందర్ తన నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని ఆయనపై కొంత అసంతృప్తి కూడా అదిష్టానం వ్యక్తం చేసింది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మొదటి సారి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మొదటి జాబితాలో నన్నపునేని పేరు లేకపోవడం ఈ సారి ఆయనకు టికెట్ దక్కుతుందో లేదో అనే అనుమానాలు కలుగుతోంది. తీరా రెండో జాబితాలో ప్రకటించడంతో ఆయన ఊరటచెంది ప్రచారాన్ని ప్రారంభించారు. కాగా తూర్పు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీలో చెప్పుకోదగిన నాయకులు ఉన్నారు. కాని ఆయన మాత్రం తోటి నాయకులను కలుపుకోకుండానే తన సొంత నిర్ణయాలతో ప్రచారం చేస్తుండటంతో ఆ నాయకులు నారాజులో ఉన్నారు. అదేవిధంగా గత ఎన్నికల్లో నరేందర్‌కు వెన్నుదన్నుగా ఉన్న ఎర్రబెల్లి ప్రదీప్‌రావు బిజెపిలో చేరి టిక్కెట్ దక్కించుకొని ప్రచారం చేస్తున్నారు. ప్రదీప్‌రావు టిఆర్ఎస్‌లో ఓట్లను గండి కొడుతారని ప్రజలు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి కొండా సురేఖ గతంలో ఓడిపోగా ఈ సారి సురేఖను గెలిపించుకోవాలనే పట్టుదలతో నియోజకవర్గ కార్యకర్తలు గట్టిగా పనిచేస్తున్నారు. ఇప్పటి వరకు జరిగిన ప్రచారంలో కొండా సురేఖ దూసుకుపోతుంది. ఇదిలా ఉంటే కొండా దంపతుల ప్రధాన అనుచరుడైన నవీన్‌రాజ్ ఇంతకాలం బీఆర్ఎస్ పార్టీలో ఉండి ఇటీవలనే కొండా సమక్షంలో కాంగ్రెస్‌లో చేరడంతో ఈ నియోజకవర్గంలో నవీన్‌రాజు ప్రమేయం కూడా బలిష్టంగానే ఉంది. ఆయన కూడా కొండా సురేఖకు ప్రచారం నిర్వహిస్తుండటంతో నన్నపునేనికి గండంగానే మారింది. ఎమ్మెల్యేగా కొనసాగిన ఐదేళ్లలో అభివృద్ధిపై దృష్టి పెట్టని నన్నపునేని రియల్ ఎస్టేట్‌లో సెటిల్మెంట్ చేస్తూ తన అనుకూలంగా వ్యవహరించాలని పోలీసులను ఒత్తిడి చేసే వాడనే ఆరోపణలు కూడా ఉన్నాయి. వరంగల్ జిల్లా కేంద్రమైన ఇప్పటికి ఐదేళ్లలో కలెక్టరేట్‌ను కట్టించలేని అసమర్ధ నాయకుడనే పేరుకూడా నన్నపునేనికి ఉంది. గెలుపు కోసం తోటి నాయకులతో పాటు కార్యకర్తలను కలుపుకుపోవాల్సిన నన్నపునేని తన సొంత ఎజెండాతో పోతుండటం వల్ల ఓటమి చవిచూసే పరిస్థితులు ఉన్నాయని పలువురు భావిస్తున్నారు.

## నేరాలు-దారుణాలు

### దారుణహత్యకు గురైన వృద్ధురాలు





**జఫర్‌గడ్, నవంబరు 21 ప్రభాతవార్త :**

జఫర్‌గడ్ మండలకేంద్రంలోని తీగారం గ్రామంలో ఓ వృద్ధురాలు దారుణహత్యకు గురైన సంఘటన మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తీగారం గ్రామానికిచెందిన ముస్కు రాంనర్సమ్మ(67) ఆమె భర్త యాదగిరి మూడేళ్లక్రితం మరణించగా ఆమె ఇద్దరు కుమార్తెల వివాహం జరిగింది. కాగా, ఆమెకు సరిగా మతిస్థిమితం లేక తీగారం గ్రామంలో ఉంటుందని, గ్రామంలో ఎవరో ఒకరి ఇంట్లో అన్నం తింటుందని, సోమవారం మధ్యాహ్నం వరకు గ్రామంలో కనిపించిందని, మంగళవారం ఉదయం ఇంటిపక్కవారు కరివేపాకు కోసం వెళ్లగా తలుపులు తీసి ఉండడం, మంచంపై రక్తం మడుగులో వృద్ధురాలు రాంనర్సమ్మ పడి ఉండడంతో ఈవిషయమై గ్రామసర్పంచ్, ఎంపీటీసీలకు సమాచారం అందించగా వారు స్థానిక పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. హుటా హుటిన పోలీసులు, సీఐ శ్రీనివాస్, ఏసీపీ రఘుచందర్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈసందర్భంగా చుట్టపక్కల వారిని వివరాలు అడిగి తెలుసుకుని డాగ్‌స్క్వాడ్ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించారు. నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలపారు. రాంనర్సమ్మ కుమార్తె ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. కాగా, ఎవరికి అపాయం చేయని వృద్ధురాలు అనికూడా చూడకుండా అతికిరాతకంగా గొంతుకోసి చంపిన కిరాతకులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు కోరారు.

### ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



**నర్సంపేట, నవంబర్ 21, ప్రభాతవార్త**

నర్సంపేట ఆర్యవైశ్య సంఘం నందు మండల సంఘం వారి ఆధ్వర్యంలో మంగళవారం సామూ హిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. శింగిరికొండ మాధవశంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి వ్రతాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాపా రమేష్. తోట బాల భాస్కర్ గుప్తా, వంగేటి గోవర్ధన్, బ్రాహ్మణపల్లి సుమన్, వేముల రాజు, అంచుర్ కృష్ణమూర్తి, గర్రెపల్లి శ్రీనివాస్, బాదం విజయ్, దొడ్డ రవీందర్, శింగిరికొండ రజిని, ఇమ్మడి పద్మ మరియు ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

### కేసిఆర్ సభకు వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదం

**మరిపెడ, నవంబర్21, ప్రభాతవార్త**

మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు మంగళవారం సిఎం సభకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో స్థానిక లక్ష్మారెడ్డి ఫంక్షన్‌హాల్ సమీపంలో బైకు-ఆటో ఢీకొని ఆటో బోల్తా పడడంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక నాయకులు వారిని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కాంగ్రెస్ గ్యారంటీలపై నర్సింగాపూర్‌లో విస్తృత ప్రచారం



**మహాముత్తారం, నవంబర్ 21, ప్రభాతవార్త**

మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలపై విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. అదేవిధంగా కనుకునూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబును గెలిపించుకొని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఆరను గ్యారంటీలను అమలు చేసుకొని అందరూ లబ్ధి పొందాలని సూచించారు. ఈకార్యక్రమంలో పీసీసీ సభ్యుడు బెల్లంకొండ కిష్టయ్య, ఎంపిటీసీ తోలెం వెంకటేష్, యకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలి, రాష్ట్ర ఎలక్షన్ క్యాంపనింగ్, జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, జడ్పీ ఫ్లోర్ లీడర్, జడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య, కిషన్, ఎలక్షన్ క్యాంపనింగ్ మండల ఛైర్మన్ ఓలాపు శంకర్, సీనీయర్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, పల్లూరెడ్డి, ఉపసర్పంచ్ గుడికందుల రాజయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు ఎండి ఖయ్యూం, వార్డు మెంబర్లు సంధి శ్రావణి-సుధాకర్ రెడ్డి, ఎన్నం సునీత-నరేష్, వాంకుడోత్ హనుమంత్, లావుడ్య రాజునాయక్, చకినాల రాజయ్య, బౌత్ రాజేందర్, రెడ్డిపల్లి రవి, బోధ సమ్మయ్య, గాదే సరీసా సమ్మయ్య, గ్రామ వర్కింగ్ ప్రసిడెంట్ కిషన్, గ్రామ యూత్ అధ్యక్షుడు కాల్నేని దేపవందర్, ఉపాధ్యక్షులు గొంతి సుమన్, అడ్డూరి దేవరాజు, ప్రధాన కార్యదర్శి చతర్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# హ్యాండ్‌బాల్ పోటీలలో సత్తాచాటిన సాయికృష్ణ



**మల్హర్‌రావు, నవంబర్ 21, ప్రభాతవార్త**

మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన విజయగిరి సాయికృష్ణ డిసెంబర్‌లో జరిగే జాతీయస్థాయి హ్యాండ్ వాలీబాల్ పోటీలలో పాల్గొనే జట్టుకు ఎంపికయ్యాడు. స్టేషన్ ఘన్‌పూర్ మండలంలో సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశిలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సాయికృష్ణ మహబూబ్‌నగర్ జిల్లాలో ఈనెల 10వ తేదీ నుండి 13తారీఖు వరకు తెలంగాణ ఎస్‌జిఎఫ్ అండర్-19 హ్యాండ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలో వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి పోటీలలో క్రీడలో నైపుణ్యత ప్రతిభ కనబరిచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ టీంకు సెలక్షన్ అయినందుకు సాయికృష్ణ తల్లిదండ్రులు విజయగిరి లక్ష్మీ-సమ్మయ్య దంపతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ కొడుకుకు క్రీడానైపుణ్యతలో కోచింగ్ ఇచ్చి మంచి క్రమశిక్షణతో ఈస్థాయికి తీసుకొచ్చినందుకు కోచ్ ప్రవీణ్‌కుమార్, ప్రిన్సిపల్ కాళహస్తీ, పీడి శ్రీనివాస్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి



**మల్హర్‌రావు, నవంబర్ 21, ప్రభాతవార్త**

మండలంలోని పెద్దతూండ్ల కాంగ్రెస్ పార్టీ గ్రామకమిటీ అధ్యక్షుడు జక్కుల వెంకటస్వామి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన బిజేపి నాయకులు గీట్ల శ్రీనివాస్ రెడ్డి, గౌడ సంఘం నాయకులు బీరెల్లి శ్రీనివాస్, మందల శ్రీనివాస్, బొబ్బిలి కార్తీక్, కోట లక్ష్మయ్య, గౌడసంఘం సభ్యులు మంగళవారం దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి జరుగుతుందని, శ్రీధర్‌బబూ గెలుపుకోసం కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి మల్హర్‌రావు, జడ్పీటీసీ కోమల-రాజిరెడ్డి, సర్పంచ్ బానోత్ రాజునాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ ఇప్ప మొండయ్య, జిల్లా యూత్ సెక్రటరీ మండల రాహుల్, పెద్దతూండ్ల వార్డు సభ్యులు బండ విష్ణువర్ధన్ రెడ్డి, రమణా రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## బిఆర్‌ఎస్‌లో పలువురు చేరిక

### -పార్టీలోకి ఆహ్వానించిన పుట్ట మధూకర్



**మహాముత్తారం, నవంబర్ 21, ప్రభాతవార్త**

మండలంలోని కొర్లకుంట గ్రామ పంచాయతీకి చెందిన కాంగ్రెస్, బిజేపి నాయకులు స్థానిక సర్పంచ్ ముక్కెర నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, బిజేపి నాయకులు, కార్యకర్తలు బిఆర్‌ఎస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ముక్కెర నవీన్ గౌడ్, పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంతకుమార్, ఉపసర్పంచ్ ఆలోత్ తిరుపతి, పిఏసిఎస్ డైరెక్టర్ అల్లావుద్దీన్, భూక్య వెంకటరామ్, బొబ్బిలి వినోద్, ముక్కెర వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ ప్రచారలో పాల్గొననున్న శ్రీనుబాబు



**మహాముత్తారం, నవంబర్ 21, ప్రభాతవార్త**

మండలంలోని కొర్లకుంట, మాదారం, జీలపల్లి గ్రామాల్లో నేడు శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలి మంగళవారం ప్రకటనలో తెలిపారు. కావున సర్పంచ్‌లు, ఎంపిటసీలు, కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## పివీనగర్‌లో కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం..



**మల్హర్‌రావు, నవంబర్ 21, ప్రభాతవార్త**

మండలంలోని పీవీనగర్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య, జడ్పీటీసీ కోమల-రాజిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు వేల్పుల మహేందర్, ఎంపిటీసీ ఏనుగు నాగరాణి, లక్ష్మణ్, కొయ్యూర్ ఉపసర్పంచ్ మమత, మాజీ జడ్పీటీసీ కొండ రాజమ్మ, యూత్‌నాయకులు సవేంధర్, పావిరాల తిరుమల్, బూత్ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్, వేల్పుల రవి, బొమ్మ మల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాడిచర్లలో బిఆర్‌ఎస్ ఇంటింటా ప్రచారం..



**మల్హర్‌రావు, నవంబర్ 21, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలో పుట్ట మధు గెలుపే అక్ష్యంగా బిఆర్‌ఎస్ నాయకులు మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వాడవాడకు, పల్లెపల్లెకు తిరుగుతూ బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలో తాడిచర్ల మండలవ్యాప్తంగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ బిఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌కు ఓటేయాలని అభ్యర్థించారు. కార్యక్రమలో బిఆర్‌ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు పంతకాని చంద్రకళ, గ్రామశాఖ అధ్యక్షురాలు ఊదరి శారధ, గ్రామశాఖ అధ్యక్షుడు అన్నంనేని మధు, మహిళా నాయకురాలు సుంకరి రాణి, నాయకులు కోట రవి, బూడిద మల్లేష్, పడిదల లింగారావు, కేసారపు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# గులాబీలో చేరికల జోరు.. కాంగ్రెస్, బిజెపిలు బేజారు

**పరకాల- ప్రభాతవార్త**

పరకాల నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులవు తున్న ప్రత్యర్థి పార్టీల నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్‌లోకి క్యూ కడుతున్నారు. రెండు నెలల వ్యవధిలోనే వందల సంఖ్యలో యువకులు, మహిళలు వివిధ కుల సంఘాల నాయకులు కాంగ్రెస్, బిజెపిలకు చెందిన నాయకులు, కార్యకర్తలు చేరడం గమనార్హం. పరకాల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ బిజెపికి చెందిన నాయకులు గులాబి గూటికి చేరారు. యువజన సంఘాల నాయకులు పరకాల మండలం కామారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిజెవైఎం నాయకులు బిఆర్ఎస్‌లో చేరారు. పార్టీ జోరుకు నియోజకవర్గంలోని ప్రత్యర్థి పార్టీలైన కాంగ్రెస్ బిజెపిల్లో కలవరం నెలకొంటుంది. ఏ రోజు ఏ కార్యకర్త గులాభి గూటికి చేరిపోతాడోనన్న గుబులు కనిపిస్తుంది.

**ఏకమవుతున్న పల్లెలు..**

బిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డికి మద్దతు పెరుగుతున్నది. నియోజకవర్గంలోని కుల సంఘాలు మూకుమ్మడిగా జైకొడుతున్నాయి.



పరకాల విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం, ముదిరాజ్ కుల సంఘం, పద్మశాలిసంఘం, ముస్లిం మైనార్టీ శాఖలు, దళిత సంఘాలు మద్దతు ప్రకటించడం విశేషం, దళితబంధు బీసీ కులవృత్తుల ఆర్థిక సాయం లాంటి పథకాలతో కుల సంఘాల సభ్యులు ప్రయోజనం పొందారు. అలాగే పరకాల నియోజకవర్గంలో అన్ని కుల సంఘాలకు, మహిళా సంఘాలకు భవన నిర్మాణాలకు స్థలాన్ని కేటాయించడంతో కుల మహిళ సంఘాల నాయకులు బిఆర్ఎస్‌కు విధేయులుగా మారిపోయారు. గతంలో ఏ ప్రభుత్వాలు కుల సంఘాల అభివృద్ధికి ఇంతగా ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో కుల సంఘాల సభ్యులు, నాయకులు మూకుమ్మడిగా చల్లా ధర్మారెడ్డికి మద్దతు తెలుపుతున్నారు. పరకాల నియోజకవర్గంలోని ఆరు మండలాలతో పాటు పరకాల పట్టణంలో గులాబి దలం జోష్‌ను కనపరుస్తూ గత ఎన్నిక మెజార్టీ రికార్డును తిరగరాసేందుకు సిద్ధమైనట్లు కనిపిస్తుంది.

# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా..

**వర్ధన్నపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి**

**కెఆర్ నాగరాజు**

**హన్మకొండ, వర్ధన్నపేట, ప్రభాతవార్త**

జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఆదరించి ఆశీర్వదిస్తే వర్ధన్నపేటను అభివృద్ధి పథంలో ముందు నిలుపుతానని వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కెఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం వర్ధన్నపేట





మండలంలోని భవానీకుంట, తాళ్లకుంట, దుబ్బకుంట, డిసి తండా, స్వామి తండాలో ప్రచారం నిర్వహించారు. ఆయనికి గ్రామ గ్రామాన మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలను అరూరి రమేష్ ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. దందాలు, దౌర్జన్యాలకు కేరాఫ్ అడ్రస్‌గా అరూరి మారరని దుయ్యబట్టారు. మరోసారి కొత్త వాగ్దానాలతో ఎత్తుగడలతో వస్తున్నారని నమ్మి మోస పోవద్దన్నారు. గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్‌పాలన అంతం కావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. దుర్గమ్మ గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శోభరాణి, వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్షులు ఎర్రబెలిల స్వర్ణ రాజేశ్వర్‌రావు, జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షులు దేవే ందర్‌రావు, జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా ఓటు వేయండి

**- న్యాయం, ధర్మం వైపు నిలబడండి**

**- కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్‌రెడ్డి**

***మునుగోడు నవంబర్ 21 ప్రభాతవార్త***

మునుగోడు మండలంలోని రత్తిపల్లి, గంగోరిగూడెం, జమస్తాన్‌పల్లి, గుండ్లోరిగూడెంలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మితోపాటు కోడలు తరుణ్యారెడ్డి, జడ్‌పిటిసి నారబోయిన స్వరూపరాణి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించి గ్రామాల్లో గడప గడపకుతిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోడు ను దత్తత తీసుకుంటున్నామని చెపి ్ప ఉప ఎన్నికల్లో హామీ ఇచ్చి బిఆర్ఎస్ నాయకులు మోసం చేశారన్నారు. రాజ గోపాల్‌రెడ్డి ఎలాంటివారో మునుగోడుకే కాదు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి తెలుసన్నారు. ఎక్కడ ఉన్నా న్యాయం, ధర్మం అభివృద్ధి కోసం పోరాడి మరో సారి మీ వద్దకు వచ్చిన రాజగోపాల్‌రెడ్డిని ఆదరించి మునుగోడు అభివృద్ధికి బాటలు వేసుకోవాలన్నారు. కుటుంబం కంటే నియోజకవర్గ ప్రజల కోసం తపించే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించుకోవలసిన అవసరం ఈ ప్రాంత ఓటర్లకు ఉందన్నారు. తెలంగాణ



మొత్తం బిఆర్ఎస్ పాలనలో దోపిడీలకు నిలయంగా మారిందని, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు, పేదలకు రేషన్‌కార్డులు ఇచ్చే దిక్కే లేకుండా పోయిందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్‌పార్టీ ఆలోచించి ఆరు గ్యారంటీల అభివృద్ధి పథకాలను తీసుకొచ్చిందని ఓటర్లు ఆలోచించి హస్తం గుర్తుపై ఓటు వేసి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, సీనియర్ నాయకులు పోలగాని సత ్యం, మాదగోని

## హన్మకొండ వార్త

### జోరుగా బిఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



**రాయపర్తి, నవంబర్ 21 ప్రభాతవార్త**

పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోరుతూ మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వంతో మండల అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసి, బిల్లా రాధికసుభాష్‌రెడ్డి, ఐత రాంచందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, ప్రధాన కార్యదర్శి చందు యాదవ్, వనజ రాణి, నాయకులు బందెల బాలరాజు, ఎండి. ఉస్మాన్, ఎండి. నయీం, పోగులకొండ వేణు, చందు, మల్లేష్, గారే వెంకన్న, గారే కుమార్, గారే ఐలోని గారే బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

### ఆశలన్నీ ఓటర్లపైనే!

- అంతుచిక్కని ఓటరు మనోగతం
- బీసీలపై కమలం నమ్మకం
- మహిళలను నమ్ముకున్న కాంగ్రెస్
- అన్ని వర్గాలు తమవే అంటున్న గులాబిదలం
- పరకాల రసవత్తర రాజకీయం

**పరకాల- ప్రభాతవార్త**

పరకాల రాజకీయం రసకందాయంలో పడింది. ప్రచార పర్వాన్ని నేతలు హోరెత్తిస్తున్నారు. తగ్గేదేలేదంటూ బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం చేస్తున్నాయి. ఓటరుకు అవసరమయ్యే కోరికలు తీరుస్తూ ఎన్నికల ప్రచారాన్ని పతాకస్థాయికి చేర్చాయి. అయితే ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటం. ప్రచార పర్వానికి తెరపడే సమయం రోజు రోజుకి సమీపిస్తుండటంతో పరకాల ఓటరేనా దేవుడంటూ అన్ని పార్టీఉల ఆశలు పెట్టుకున్నాయి. ఇప్పటికే కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించి వారిని ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. కోట్ల రూపాయలు కుమ్మరించి చేరికలతో నేతలు, ప్రజాప్రతినిధులను చేర్చుకున్నారు. ఇవన్నీ ఇలా ఉంటే ప్రధాన పార్టీల ఒక్కొక్క అంశంపై పూర్తి ఆశలు పెట్టుకున్నాయి. బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి, ఆ పార్టీ ముఖ్యులు గెలుపుపై పూర్తి ధీమాతో ఉన్నారు. ప్రధానంగా కేసిఆర్ పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని చెపుతున్నారు. రైతులు, పింఛన్ దారులు, సంక్షేమ పథకాలు అందుకున్న జనం, యువత.. ఇలా అందరు తమవైపే ఉన్నారని చెప్పుకొస్తున్నారు. ఇదిలా ఉంటే బిజెపి మాత్రం మొత్తంగా బీసీ యువతపైనే ఆధారపడి ఉన్నట్లు కనిపిస్తుంది. నియోజకవర్గంలో 50వేల వరకు యువత ఓట్లు ఉండటంతో మోడీ పాలనకు ఆకర్షితులై డాక్టర్ పగడాల కాళీప్రసాద్‌రావుకి ఓటు వేస్తారని ఆశతో ఉన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్‌రెడ్డి మహిళలపైనే నమ్మకం పెట్టుకొంది. ఆరు గ్యారంటీల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడంతో వారిపైనే ఆశలు పెట్టుకొని కాంగ్రెస్ కేడర్ ఇంటింటికి తిరిగి ఆడపడుచును గెలిపించాలంటూ కోరుతున్నారు. ఒక్కొక్క పార్టీ ఒక్కొక్క వర్గాన్ని ముట్టుకొని ఎన్నికలను ఎదుర్కొంటుంది.

# పల్లెల ప్రగతిని చూసి నిర్ణయం తీసుకోండి



**-పల్లె పల్లెన పెద్దన్నకు నీరజనాలు**

**నర్సంపేట, నవంబర్ 21, ప్రభాతవార్త**

ఐదేండ్ల పాలనలో పల్లెల్లో జరిగిన ప్రగతి పనులు చూసి ఆలోచ చేసి మరోసారి తనకు ఆ అవకాశం ఇవ్వాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆయన మంగళవారం మండలంలోని జీజీఆర్‌పల్లి, చిన్నగురిజాల, గుంటూరుపల్లి, రాజపల్లి, మహేశ్వరం గ్రామాల లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె ప్రజలు పెద్ది సుదర్శన్‌రెడ్డికి బతుకమ్మలు, కోలాటాలతో స్వాగతం పలుకుతూ నృత్యాలు చేస్తూ ప్రచారంలో హెరెత్తింప చేశారు. తమ గ్రామాలలో పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల పాలన కాలంలో తాను పనిచేసింది రెండున్నరేల్లే అని అయినప్పటికి పల్లె పల్లెను ప్రగతి పదంలో నడిపించానన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం గ్రామపంచాయతీ కార్యాలయాల నిర్మాణాలు చేపట్టానని అన్నారు. మహేశ్వరం క్రాస్‌రోడ్డు నుంచి గురిజాల మీదుగా లింగాపురం వరకు బీటీ రోడ్డు మంజూరి చేయించానన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి, దళితబంధు, రైతులకు ఉచిత కరెంటుతో పాటు అన్ని పథకాలను పార్టీలకతీతంగా అందించాన న్నారు. గత సంవత్సరం కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవడం కోసం ముఖ్యమంత్రిని తీసుకొచ్చి స్వయంగా పంటలను పరిశీలింప చేసి ఎకరాకు రూపాయలు పదివేల చొప్పున నియోజకవర్గానికి 42 కోట్ల నష్టపరిహారాన్ని 50వేల మంది రైతులకు అందించానన్నారు. ప్రతి గ్రామంలో వ్యవసా యాన్ని పండుగ చేయాలనే లక్ష్యంతో గోదావరి జలాలను తీసుకొచ్చానన్నారు. మిషన్ కాకతయా చెరువుల పునరుద్ధరణ ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేశానని పెన్షన్ల పరంగా చూస్తే అర్హులైన వారందరికి పెన్షన్లు అందిస్తున్నామన్నారు. వ్యవసాయరంగంలో ప్రైవేటు ప్రాజెక్టుల క్రింద ప్రత్యేక వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని తీసుకొని రూపాయలు 37కోట్ల సబ్సిడీ యంత్రాలను అందించే ప్రక్రియను ప్రారంభించి రైతులకు అందిస్తున్నామన్నారు. క్షీరవిప్లవాన్ని పరిరక్షించాలనే లక్ష్యంతో దళిత రైతులకు పాడిగేదెల పథకాన్ని తీసుకొచ్చి ఒక్కో రైతుకు రెండు గెదెలను పంపిణి చేశామన్నారు. ఐదేండ్ల క్రితం నాటి పరిస్థితులకు, ప్రస్తుత పరిస్థితులకు ఎంతో తేడా ఉందని, ఐదేళ్లలో నియోజకవర్గాన్ని ఘనమైన అభివృద్ధిలోకి తీసుకొనిపోయాన న్నారు. ఇంకా అభివృద్ధి చేయాల్సిన పనులు ఉన్నాయని ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో కొన్ని పనులు సగంలో నిలిచిపోయాయని మరికొన్ని పనులు మంజూరిలో ఉన్నాయని సుమారు రూ.వంద కోట్ల పనులకు టెండర్లు పిలిచానని ఆ పనులన్ని పూర్తి చేయాల్సిన బాధ్యత నాపై ఉందన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు చేసిందేమి లేదని ఆ పార్టీల నాయకుల ఆరోపణలను పక్కనపెట్టి మీ బిడ్డగా మరోసారి నన్ను ఆశీర్వదిస్తే సంపూర్ణమైన అభివృద్ధిని సాధిస్తామని తెలిపారు. 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.




## నర్సంపేట నియోజకవర్గానికి 354 బ్యాలెట్ యూనిట్ల కేటాయింపు

**నర్సంపేట, నవంబర్ 21, ప్రభాతవార్త**



నర్సంపేట నియోజకవర్గ బ్యాలెట్ యూనిట్ మొదటి సప్లమెంటరీ ర్యాండ్‌మైజేషన్ పూర్తిచేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు నర్సంపేట నియోజకవర్గ మొదటి సప్లమెంటరీ ర్యాండ ్‌మైజేషన్ కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పీ.ప్రావీణ్య వివిధ రాజకీయ పార్టీ నాయకులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ 103 నర్సంపేట నియోజకవర్గానికి రెండవ బ్యాలెట్ యూనిట్ అవసరం ఉన్న నేపథ్యంలో మొదటి విడుత సప్లమెంటరీ ర్యాండ్ మైజేషన్ వివిధ రాజకీయ పార్టీ నాయకులు సమక్షంలో పూర్తి చేసి 354 బ్యాలెట్ యూనిట్లు కేటాయించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట రిటర్నింగ్ అధికారి కృష్ణవేణి, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిదులు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# 6వ రోజు కొనసాగుతున్న మండల పూజ మహా అన్నదానం

**నర్సంపేట, నవంబర్ 21, ప్రభాతవార్త**



నర్సంపేట పట్టణం చందు శ్రీ శ్రీ ధర్మశాస్త్ర దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా ఆధ్వర్యంలో మంగళవారం 23వ మండల పూజ అన్నదాన కార్యక్రమంలో దాతలుగా వనమాల చంద్రప్రకాష్ కవిత, దొడ్డ రమాదేవి రమేష్, కీర్తిశేషులు తగలపల్లి సంపత్ కుమార్, తిరుమల దేవి, వైష్ణవి, రామకృష్ణ, స్రవంతి, రితిష్మా డోలి దుర్గ ప్రసాద్, మహేశ్వరి, అనిల్ కుమార్,స్వాతి, కనుగుంటి వెంకటేశ్వర్లు రాణిలు దాతలుగా ఉండి పెళ్లిరోజు శుభాకాంక్షలు జన్మదిన శుభాకాంక్షలు సందర్భాలలో ఆలయంలో చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు స్వీకరించి స్వామివారి నైవేద్యాన్ని అభిషేకాలలో పాల్గొని నర్సంపేట పచ్చని పంటలతో రైతు అభివృద్ధి, విద్యా, వైద్యం, వ్యాపారాలు అభివృద్ధిలో ఉండాలని ప్రజలు సుఖశాంతులతో ఉండాలని పూజలు నిర్వహిస్తూ మాలధర స్వాములు భక్తులకు మహా అన్నదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా, మాదారపు చంద్రశేఖరం గుప్తా, దొడ్డ రవీందర్ గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, చింతల కమాలకర్ రెడ్డి, శ్రీరాముల శంకరయ్య, దొడ్డ వేణు, మల్యాల రాజు, ఆకుల ప్రభాకర్, శింగిరికొండ వేణుగోపాల్ గుప్తా, మిడిదొడ్డి బాబురావు, సురేష్, భూపతి రాజశేఖర్ శ్రీధర్ రాము, వంటశాల బృందం గోపి, లక్ష్మి, మాలాధర స్వాములు, భక్తులు 800 పైగా పాల్గొన్నారు.

## ఖానాపూర్ మండల యూత్ నాయకుడికి పెద్ది శుభాకాంక్షలు

**ఖానాపురం, నవంబర్ 21, ప్రభాతవార్త**



ఖానాపురం మండల కేంద్రానికి చెందిన మండల యూత్ నాయకుడు వడ్డె వెంకటేష్ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. పుట్టిన రోజు వేడుకల్లో ఖానాపురం ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్ నర్సయ్య, ఖానాపురం సొసైటి వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసరి రమేష్, యూత్ నాయకుడు గంగాపురం రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాదులపై జాగ్రత్తలు తీసుకోవాలి

**దుగ్గొండి, నవంబర్ 21, ప్రభాతవార్త**



ప్రజలు సీజనల్ వ్యాదులపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ఆరోగ్య కేంద్రంలో మంగళ ‘వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. కాచి వడపోసిన నీరు త్రాగాల న్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. మన ఇంటి చుట్టు గుంతల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాల న్నారు. పగిలిన పెంకులు, సీసాలు, కొబ్బరి చిప్పలు, టైరు ముక్కలు ఉంచుకోవద్దన్నారు. గ్రామాల్లో గర్భిణీ స్త్రీల నమోదు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆశా కార్యకర్తలు సిబ్బంది ప్రజలకు ఉందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో స్టాఫ్ నర్సు సబిత, మంజుల, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, యూడీసీ రవీందర్‌లు పాల్గొన్నారు.

## గ్రంధాలయంతో జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు

**దుగ్గొండి, నవంబర్ 21, ప్రభాతవార్త**



విద్యార్థులు గ్రంధాలయంతో జ్ఞానాన్ని పెంపొందించు కోవచ్చునని ప్రధానోపాధ్యాయుడు ఎలగొండ రామ స్వామి అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో మంగళవారం గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా లైబ్రేరి పితామహులైన రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేశారు. పుస్తక ప్రదర్శనను చూశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రంధాలయంకు వెళ్లి ప్రతి రోజు పుస్తక పఠనం చేస్తే జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చున్నారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వున్నాయన్నారు. ప్రతి విద్యార్థి గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్, సురేష్, సుకుమార్, సోమారాణి, ప్రభాకర్, రాజు, కిరణ్, రమేష్, కృష్ణమూర్తి, సందీప్, బషీర్, వీరేందర్, సునిత,పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల మద్దతు బిఆర్ఎస్ కారు గుర్తుకే



**నర్సంపేట, నవంబర్ 21, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో ఆటో డ్రైవర్లకు కేసీఆర్ మద్దతుగా నిలబడ్డాడు అని నర్సంపేట శాషనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.ఇప్పటికే రోడ్ టాక్స్ రద్దు చేశాడని వచ్చే ఎన్నికల్లో కారు గుర్తు గెలుస్తుందని మూడవసారి అధికారంలోకి రాగానే ఆటో ఫిట్నెస్, పర్మిట్ పూర్తిగా రద్దు చేస్తామని ప్రకటించారని తెలిపారు.పై విషయాలను కార్మికుల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.కార్మికుల ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర డైరెక్టర్ రాయడి రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, నర్సంపేట ఎన్నికల ఇంచార్జ్ నల్ల మనోహర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ, నవ తెలంగాణ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కందికొండ శ్రీనివాస్, నాయకులు బండి ప్రవీణ్, పెండ వెంకటేశ్వర్లు, గణేష్, రాజు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డీఎం చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందజేత

**నర్సంపేట, నవంబర్ 21, ప్రభాతవార్త**

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆర్టీసీ ఉద్యోగులకు నర్సంపేట డిపో మేనేజర్ కె.ప్రసూనలక్ష్మి మంగళవారం అవార్డులు అందజేశారు.మంగళవారం డిపో ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉద్యోగుల అభినందన సభలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్,కండక్టర్లకు, మెకానిక్‌లకు డీఎం ప్రసూనలక్ష్మి నగదు పురస్కారంతో పాటు ఉత్తమ అవార్డులు అందజేశారు.అవార్డులు అందుకున్న వారిలో కండక్టర్లు జిల్లెల సంపత్, ముత్యాల సాంబయ్య, రాజు, నాగిశెట్టి అశోక్, మెకానిక్‌లు రవికుమార్, బి.కే.స్వామి తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం జె.భవానీ, చారీ, అనిత తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.



## అనుమతి లేకుండా పోస్టర్లు అంతికించకూడదు

**నర్సంపేట, నవంబర్ 21, ప్రభాతవార్త**

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా పార్టీల అభ్యర్థుల గుర్తులు, ఫోటోలు అట్టించకూడదని స్థానిక ఎస్ఐ చరణ్ తెలిపారు. ప్రైవేటు సంస్థలు పాఠశాలల ప్రహారీ గోడల మీద విద్యుత్ స్థంబాలకు ఎలాంటి వాల్‌పోస్టర్లు అట్టించకూడదని ప్రైవేటు వ్యక్తులకు సంబందించిన గోడలపై అతికిస్తే వారి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల నియమావళిని అందరు పాటించాలని తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

# జ్యోతక్క గెలుపు ములుగు అభివృద్ధికి మలుపు

**ఎంపీపీ భర్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్**



**ములుగు, నవంబర్ 21, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు ములుగు మరింత అభివృద్ధికి మలుపవని బిఆర్ఎస్ జిల్లా నాయకులు, ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి భర్త గండ్రకోట సుధీర్ యాదవ్ అన్నారు. ములుగు పట్టణ కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సిఎం కేసిఆర్ తన ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాడని, తొమ్మిదేళ్ల కేసిఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, యాభై ఏళ్ల కాంగ్రేస్ పాలనలో జరిగిన అభివృద్ధితో సమానమని ఆయన తెలిపారు. 2018 లో జరిగిన ఎన్నికల్లో కేసిఆర్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి చందూలాల్ ఓటమి పాలైనప్పటికీ ములుగు జిల్లాను ఏర్పాటు చేశారని, జిల్లా ఏర్పాటు చేసినప్పటి నుండి ములుగు ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. ములుగులో ఏరియా ఆసుపత్రి అభివృద్ధి, మెడికల్ కాలేజీ, కలెక్టరేట్‌తో పాటు అన్ని శాఖల కార్యాలయాలు ఏర్పాటు చేశారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కేసిఆర్ గెలుపు ఖాయమని, కేసిఆర్ బీమా పథకంలో రూ. 5 లక్షలు, ఆసరా పెన్షన్ రూ. 5 వేలు, రూ. 400 లకే గ్యాస్ సిలిండర్ ఇస్తారని అన్నారు. రైతుల కోసం కేసిఆర్ 24 గంటల ఉచిత కరెంటు, రైతు బంధు, రైతు బీమా, బీసీ బంధు, గృహలక్ష్మీ తదితర పథకాలను ప్రవేశపెట్టి అన్ని కులాలు, మతాల ప్రజల అభివృద్ధికి పాటుపడ్డాడని వివరించారు. సిఎం కేసిఆర్ ములుగు ఏజెన్సీ ప్రజల కోసం ఏటూరునాగారం డివిజన్ ఏర్పాటు, ఫైర్ స్టేషన్ మంజూరు, మల్లంపల్లి మండలం ప్రకటన చేశారని నిరుపేద కుటుంబం, ఉద్యమ నేపథ్యం కలిగిన ఉన్నత విద్యావంతురాలు, అమెను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని సుధీర్ యాదవ్ పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ నుండి భారీగా బీఆర్ఎస్‌లోకి చేరికలు



**ఏటూర్‌నాగారం, నవంబర్ 21, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని 6వ, 7వ వార్డుల నుండి బీఆర్ఎస్‌నాయకుడు దాసరి తిరుపతి నాయకత్వంలో భారత రాష్ట్ర సమితి మండల కమిటీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నుండి సుమారు 100 మంది బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు (లక్ష్మణ్) పార్టీ కండువాలు కప్పి వారిని ఆహ్వానించారు. నూతనంగా పార్టీలో చేరినవారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై సీఎం కేసీఆర్ కలలు కంటున్న బంగారు తెలంగాణ ఏర్పాటుకు మేము కూడా భాగస్వామ్యులం కావాలనే దృఢ సంకల్పంతో పార్టీలో చేరామని తెలిపారు. అనంతరం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు (లక్ష్మణ్) మాట్లాడుతూ బడుగు, బలహీన, ఎస్సీ, ఎస్టీ కులాలకు మరియు మతాలకు అతీయుతంగా సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరికీ పంచాలనే బలమైన సంకల్పం కలిగి మహోన్నత నాయకులు మన కేసీఆర్ అని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టో సబ్బండ వర్గాల భూమి లేని, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రజలందరికీ ఎంతగానో మేలు జరుగుతుందని మీరంతా బీఆర్ఎస్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతుల్ని చే యాలని పిలుపునిచ్చారు. ములుగు ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న బడే నాగజ్యోతిని కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యురాలు ఎండి. వలియాబీ సలీం,ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, పిఏసిఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, సప్పిడి రాంనర్సయ్య, యువ నాయకుడు కాకుల మర్రి ప్రదీప్‌రావు, 2 ఎంపిటిసి కుమ్మరి స్వప్న చంద్రబాబు, మండల రైతు బంధు కో ఆర్డినేటర్ దన్నపనేని కిరణ్, జాడి భోజారావు, వావిలాల రాంబాబు, శివాలయం చైర్మన్ తాడూరి రఘు, కొండాయి చిన్ని, శ్రీనివాస్, గండేపల్లి నర్సయ్య, భాష, పుల్లయ్య, ఎండి. ఎజాజ్, ముంజ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేఆర్ఆర్‌లో ఓరియంటేషన్ కార్యక్రమం

**కోదాడ రూరల్ ప్రభాతవార్త:** కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లైబ్రరీ సైన్స్ డిపార్ట్మెంట్ లైబ్రరీ ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం.నాగు మాట్లాడుతూ.. విద్యార్థులు సోషల్ మీడియాలో సమయాన్ని వృధా చేసుకోకుండా కళాశాలలో ఉన్న గ్రంధాలయానికి వెళ్లి పఠనా శక్తిని పెంపొందించుకోవాల్సిందిగా విద్యార్థులకు సూచించారు. కళాశాల గ్రంథాలయ అధ్యాపకులు మాతంగి, యాకోబు మాట్లాడుతూ.. విద్యార్థులకు గ్రంథాలయంలో అన్ని పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని చదివి పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని కోరారు. కళాశాల లైబ్రరీలో అందరూ మేధావుల కవుల, రాజనీతివేత్తల అద్భుతమైన గ్రంధాలు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎస్. రామారావు, అధ్యాపకులు వి.వెంకటేశ్వర్‌రెడ్డి, నిర్మల, ఎస్.ఎం.రఫీ, జి.ఎల్.ఎన్.రెడ్డి, రాంబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.






## జైవీర్‌రెడ్డిని గెలిపించండి

**కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ**
**పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక**



**నాగార్జునసాగర్, నవంబర్ 21, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ అభ్యర్థి జైవీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నందికొండ మున్సిపాలిటీ 9 వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ అన్నారు. నాగార్జునసాగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై మంగళవారం నందికొండ మున్సిపాలిటీ 9వ వార్డు ఈర్ల రామకృష్ణ, 6వ వార్డు కౌన్సిలర్ నాగరాణివిక్రమ్ ఆధ్వర్యంలో నిర్మల, జాని చుక్క సునంద, జానకిరెడ్డి, సువార్ల, కారంపొడి శివకుమార్, మైలపల్లి రమణ, చిత్రం శ్యాం, బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కుందూరు జైవీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రంగారెడ్డి, శ్రీను, నియోజకవర్గ సీనియర్ నాయకులు కాంగ్రెస్ ముఖ్య నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : ఎసిపి మొగిలయ్య

**చౌటుప్పల్, నవంబర్ 21 ప్రభాతవార్త**



పోలీసులు విధి నిర్వాహణలో ప్రజా రక్షణకై పాటుపడే పోలీసులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చౌటుప్పల్ ఎసిపి వై.మొగిలయ్య అన్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ సిపి డిఎస్.చౌహాన్ ఆదేశాల మేరకు చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రభుత్వ వైద్యులు కాటం రాజు, మనోహర్, సత్యనారాయణ, ఎండి.ఖలీల్, శ్రీనివాస్, పిళ్లై, వేణుగోపాల్, కె.పద్మావతి, గంగాధర్‌లు పాల్గొని వైద్య పరీక్షలను నిర్వహించారు. వైద్య పరీక్షలను నిర్వహించి ఆరోగ్యం పట్ల పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఇన్స్‌పెక్టర్ దేవేందర్, ఎస్ఐలు యాదగిరి, ధనుంజయ్య, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

## అభివృద్ధి చేసే నాయకుడినే గెలిపించండి : సుర్వి వేణుగౌడ్

**బీబీనగర్, నవంబర్ 21 ప్రభాతవార్త**

బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ సుర్వి వేణుగౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ గెలుపుతోనే సాధ్యమౌతుందన్నారు. అనిల్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పంజాల ఆంజనేయులుగౌడ్, ఉప సర్పంచ రంగా గోపాల్‌గౌడ్, చంద్రగాని కొండల్‌గౌడ్, ఎండి.అఫ్రోజ్ అలీ, అరిగె శ్రీధర్, ఉప్పలయ్య, తోట మహేష్ తదితరులున్నారు.

# అవినీతి పాలనకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ

**-కాంగ్రెస్ పార్టీ కబుర్లు నమ్మే పరిస్థితి లేదు**
**-అరూరి అందరివాడని ప్రజలందరికీ తెలుసు**
**-అసత్య ఆరోపణలు చేసేది ఎవరో ప్రజలకు తెలుసు**
**-గత పదేళ్లలో ప్రజా క్షేత్రంలో ఉన్నది నేను**
**-రాజకీయంగా ఎదుర్కోలేక కొత్త నాటకాలకు తెరతీస్తున్నారు**
**-కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి అండగా నిలవాలి**

రాయపర్తి(వర్ధన్నపేట)-ప్రభాతవార్త: అవినీతి పాలనకు కేరాఫ్ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ నమ్మి ఎవరు మోసపోవద్దని





వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, టిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు అరూరి రమేష్ అన్నారు. మంగళవారం మండలంలోని కట్ర్యాల, రామవరం, దివిటిపల్లి, దమ్మన్నపేట, బండౌ తాపురం, అంబేద్కర్ నగర్, బొక్కల గూడెం, ల్యాబర్తి, కొత్తపల్లి, ఇల్లంద గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరూరి రమేష్‌కు పార్టీ శ్రేణులు, ప్రజలు ఊరురా బ్రహ్మరథం పట్టారు. డప్పుచప్పుల్లు, కోలా టాలు, బతుకమ్మలు, బోనాలు, మంగళ హారతు లతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి కే ఆర్ నాగరాజు కొత్త నాటకాలకు తెర తీసారని ఆరోపించారు. ప్రజా మద్దతు లేక ఏం మాట్లాడు తున్నాడో ఆయనకే తెలియడం లేదనీ అన్నారు. గత పదేళ్లుగా ప్రజల మధ్యలో ఉంటూ వారి కష్ట సుఖాలలో పాలుపంచుకుంటున్నానని తెలిపారు. ఎవరి చరిత్ర ఎలాంటిదో ప్రజలకు తెలుసని, వారే సరైన సమయంలో చెబుతారని అన్నారు. ప్రజా సేవా పరామవధిగా ప్రతి నిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటున్నానే తప్ప ఎప్పుడు ఎవరికీ అన్యాయం చేయలేదని అన్నారు. కానీ నీ వల్ల ఎన్ని కుటుంబాలు రోడ్డున పడ్డాయో జిల్లా ప్రజలకు, నియోజకవర్గ ప్రజలకు తెలుసని ఆరోపించారు. నియోజక వర్గ స్థితిగతులపై కనీస అవగాహన లేకుండా, ఏ గ్రామం లో ఏం అభివృద్ధి జరిగింది. ఇంకా ఏం జరగాలి అనే విషయాల పట్ల నీకు కనీస అవగాహన ఉందా అని ప్రశ్నించారు. గత పదేళ్లుగా వర్ధన్నపేట నియోజకవర్గ అబి . వృద్ధికి, నియోజకవర్గ ప్రజా సంక్షే మానికి అహర్ని శలు కృషి చేస్తునా నని వెల్లడించారు. నియోజక వర్గ ప్రజలు నా నమ్మకం ఉంచి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీబీ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు, ఎంపీపీ



అప్పారావు, జెడ్పిటిసి భిక్షపతి, పాక్స్ చైర్మన్ రాజేష్ కన్నా, ఆత్మ చైర్మన్ గోపాల్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి, వైస్ ఎంపిపి సోమలక్ష్మి, సోమయ్య, మార్కెట్ చైర్మన్ స్వామి రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మురళీనాయక్ గెలుపుకోసం ప్రచారం

ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్



మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటి చేస్తున్న డాక్టర్ మురళీనాయక్ గెలుపు కోసం పట్టణంలోని 19వ వార్డులో మాజీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామగోని రాజు గౌడ్ అద్వర్యంలో మంగళవారం ప్రచార కార్యక్రమం జరిగింది. ఇంటింటికి పోయి కాంగ్రెస్ పార్టీప్రకటించిన అరుగ్యారంటీలను చెబుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. మహిళలకు ఉచితబస్సు ప్రయాణం ,ప్రతిమహిళకు నెలకు 2500రూపాయలు ఇంటినిర్మాణంకు5లక్షలు ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12వేలు,వైద్యంకు 10లక్షలు, 200వందయూనిట్లవరకు ఉచిత విద్యుత్, 24గంటలవిద్యుత్తు సరఫరా, ఈపథకాలు అమలుజరగాలి అంటే కాంగ్రెస్అదికారంలోకి రావాలని మానుకోట ఎమ్మెల్యేఅభ్యర్థిగా పోటి చేస్తున్న మురళీనాయక్‌ను బారిమెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు.

## బిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

**-అరూరి రమేష్ గెలుపే లక్ష్యంగా యువత పని చేయాలి**

రాయపర్తి (వర్ధన్నపేట)-ప్రభాతవార్త:



ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని, నవంబర్ 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే అరూరి రమేష్ గెలుపే లక్ష్యంగా యువత సైనికుడిలా పని చేయాలని బిఆర్ఎస్ నాయకులు ఐత ప్రవీణ్ కుమార్ పిలుపు నిచ్చారు. మంగళవారం పట్టణంలో అరూరి యువసేన నాయకులు, ఎర్ర గౌతమ్ ఆధ్వర్యంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్ ఐత ప్రవీణ్ కుమార్ ఇటీవల బిఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా చేరవేసే విధంగా పని చేయాలని కోరారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ గెలుపు కోసం పట్టణంలో విస్తృత ప్రచారం చేపట్టి లక్ష మెజారిటీ సాధించే దిశగా ప్రతి ఒక్క కార్యకర్తను సమన్వయపరుస్తూ కృషి చేస్తామని అన్నారు. కాంగ్రెస్, బిజెపి కుట్రలను తిప్పి కొట్టే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే అరూరి రమేష్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పనులను తెలియపరుస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అరూరి యువసేన నాయకులు తుమ్మల చైతు, తుమ్మల రాధే, తుమ్మల శివ సాయి, తుమ్మల కిషన్, తుమ్మల శోభన్, తుమ్మల ఉదయ్, కన్నం శశికిరణ్, చెన్న రాజు, కొండేటి గణేష్, ఒంగూరు రాజశేఖర్, ఒంగూరు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ చర్యలు

ములుగు, నవంబర్ 21, ప్రభాతవార్త : ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్రస్థాయి ఉన్నతస్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసన సభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ హాల్‌నుంచి సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ పోలింగ్ రోజు అత్యవసర సేవలు, విధులు నిర్వహించే ఓటర్లు తమ ఓటుహక్కు ముందస్తుగా వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని, దరఖాస్తు చేసుకున్న ఓటర్లకోసం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాల న్నారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పోటీచేసే అభ్యర్థులకు తప్పనిసరిగా ఇంటినుంచి ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల జాబితా వివరాలను అందచేయాలని అన్నారు. ఇంటివద్ద నుంచి ఓటుసేకరణ వివ రాలను ప్రతి రోజు మీడియా ద్వారా తెలియ



చేయాల న్నారు. పట్టణ ప్రాంతాల్లోని పోలి ంగ్‌కేంద్రాల్లో వందశాతం, గ్రామీణ ప్రాంతా ల్లోని పోలింగ్ కేంద్రాలలో అరవై శాతం వెబ్ క్యాస్టింగ్ చేయాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. నూతన ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకో వాలని పేర్కొన్నారు. ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ నివేదిక వివరాలను సమర్పించా లని అన్నారు. జిల్లాలో ప్రతీ ఓటరుకు ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీచేయాలని, ప్రతీరోజు ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీపై నివేదిక అందించాలని, ప్రతీరోజు నోడల్ అధికారి ద్వారాఓటరు సమాచార స్లిప్పుల పంపిణీపై రివ్యూ నిర్వహించాలని అన్నారు. పోలింగ్ రోజు విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూరినతచేసి వారికి అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. ప్రతీ అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో ఈవీఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచారంకు సంబంధించి సమావేశాలు, సభలు నిర్వహించు కునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులకు ఎప్పటి కప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్, పాలకుర్తి రిటర్నింగ్ అధికారి రోహిత్‌సింగ్, ఉప ఎన్నికల అధికారిని సుహాసిని, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ రిటర్నింగ్ అధికారులు మురళీకృష్ణ, రామ్మూర్తి, ఎన్నికల నోడల్ ఆఫీసర్లు సయ్యద్ ఇస్మాయిల్, అనిల్‌కుమార్, వినోద్ కుమార్, ఎన్ఐసీ రాంప్రసాద్, ఏవోరవీందర్, ఈడీఎం దుర్గారావు, ఎన్నికల తహసీల్దార్ శ్రీని వాస్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ చేపడుతున్నాం

మహబూబాబాద్,నవంబర్21,ప్రభాతవార్త ఎలాంటి అనుమానాలకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తి పారదృకంగా చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక రాష్ట్ర ఎన్నికల అధికారులకు నివేదించారు. మంగళవారం ఐడిఓసిలో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై చేపట్టే కార్యక్రమాలను హైద్రాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ ఇతర ఉన్నతాధికారులు సర్ఫరాజ్‌లోకేష్‌కుమార్, సత్యవాణిలు జిల్లా కలెక్టర్‌లతో, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి శశాంక వివరిస్తూ జిల్లాలో డోర్నకల్ నియోజకవర్గంలో 526, మహబూ బాబాద్ నియోజకవర్గంలో 471మొత్తంగా 997మంది పోలింగ్ కేంద్రాలకు రాలేని 80సంవ త్సరాలు దాటిన వయో వృద్దులు, దివ్యాం గులకు ఈనెల 23,24 తేదీలలో హోమ్ ఓటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఓటరు ఫొటో గుర్తింపు కార్డులను పోస్టల్‌శాఖ ద్వారా నేరుగా ఓటర్లకు అందించే విధంగా చర్యలు తీసుకుంటు న్నామ న్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ ఎన్నికల



నిర్వహణతో ముడిపడిన వివిధ అంశాలకు సంబంధించిన నివేదికలను అందించడంలో తత్సారం చేయకుండా సకాలంలో పంపించాలన్నారు. 80ఏళ్ల దాటిన వృద్దులు, 40శాతానికి పైగా ఉన్న దివ్యాంగులు వారివారి ఇళ్ల వద్ద నుండే ఓటుహక్కు వినియోగించుకునేందుకు వీలుగా చేపట్టిన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకునేందుకు రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లు, పోలింగ్, కౌంటింగ్ కోసం చేపట్టిన కసరత్తుల గుర్తించి అడిగి తెలుసుకున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ డేవిడ్, డోర్నకల్, మహబూబాబాద్ ఆర్‌వోలు నర్సింహరావు, అలివేలు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి

*మొదటి పేజి తరువాయి :*

*పరకాల ప్రభాతవార్త :*

ముస్లింల సంక్షేమం కోసం పాటుపడే ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని రాష్ట్ర హోం శాఖమంత్రి మహమూద్ అలీ అన్నారు. మంగళవారం సాయంత్రం పరకాల పట్టణంలోని ఎంఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన ముస్లిం మైనార్టీ ఆత్మీయ సమ్మేళనలో స్థానిక ఎమ్మెల్యే టిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి మహ్మద్అలీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సెక్యులర్ నాయకుడని, ముస్లింలలో విద్యను విప్లవాత్మకమైన మార్పును తెచ్చేందుకు కేసిఆర్ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలను, నెలకొల్పారని వివరించారు. లక్షన్నర మంది ముస్లిం మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిందన్నారు. ఈ తొమ్మిదిన్నర ఏళ్లలో ముస్లింలు అనేక రంగాల్లో ఎంతో అభివృద్ధిని ప్రయోజనాలను పొందా రన్నారు.



దేశంలోనే తొలిసారిగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఇమామ్‌లకు నెలకు ఐదు వేల రూపాయల గౌరవ వేతనం ఇస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 60 ఏళ్ల అధికారంలో ఉండి మైనార్టీలకు చేసింది ఏమి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ముస్లింలు ఎక్కువగా హోటల్, మెకానిక్ పనులు చేసుకొని జీవనం సాగించే వారని తెలిపారు. వారి అభివృద్ధి కోసం కేసిఆర్ రూ. 24వందల కోట్లు ఖర్చుచేసిందని తెలిపారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాల నుంచి ఎంతో మంది ముస్లిం పిల్లలకు బిఆర్ఎస్ అండగా నిలిచిందని అన్నారు. ఎన్నికలు రాగానే ఇప్పుడు కాంగ్రెస్ వచ్చి పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతుందని ఆ మాటలను నమ్మొద్దని తెలి పారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న షాదీ ముబా రక్ పథకం ప్రవేశపెట్టి ముస్లిం ఆడబిడ్డలకు అండగా నిలిచింద న్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 2లక్షల మంది ముస్లిం మహిళలకు షాదీ ముబారక్ పథకం అందించిన ఘనత కేసిఆర్‌దే అన్నారు. 2014 నుండి నేటి వరకు తెలంగాణరాష్ట్రంలో ఏ ఒక్క రోజు కర్ఫ్యూ విధించలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ టిడీపీలు అధికారంలో ఉన్న సమయంలో ఎన్నో సార్లు కర్ఫ్యూ విధించేవారని ప్రజలు గుర్తు చేసుకోవాలని సూచించారు.

# సిఎం కేసిఆర్ తోనే ములుగు జిల్లా అభివృద్ధి

**ప్రజల ఆకాంక్ష మేరకే మల్లంపల్లి మండలం**

**కాంగ్రేస్ నాయకుల కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలి**

**జగదీశన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి**

**కాంగ్రేస్ పాలనలో రైతులను ఆదుకున్నది ఏమీ లేదు**

**స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్**

**బిఆర్ఎస్ ములుగు ఎన్నికల ఇంచార్జీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి**

**ములుగు జడ్పీ చైర్మన్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి**

*ములుగు, నవంబర్ 21, ప్రభాతవార్త :*

ముఖ్యమంత్రి కేసిఆర్‌తోనే ములుగు జిల్లా మరింత అభివృద్ధి సాధ్యమని, మల్లంపల్లి ప్రజల ఆకాంక్ష మేరకే మల్లంపల్లిని మండలంగా ప్రకటించారని స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మల్లంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి, ములుగు జడ్పీ చైర్మన్ స్వర్గీయ కుసుమ జగదీశ్వర్ సతీమణి కుసుమ రమాదేవితో కలిసి మంగళవారం రాత్రి ప్రచారం నిర్వహించారు. అభిమానులు, ప్రజలు వారికి



డప్పు చప్పుళ్లు, కోలాటం, పూల దండలతో స్వాగతం పలికారు. గ్రామంలో బిఆర్ఎస్ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు బైక్ ర్యాలీ నిర్వ హించి ప్రధాన రహదారి వెంట, గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ మల్లంపల్లి మండలం చేయాలని, ఈ ప్రాంత ప్రజలు అభివృద్ధి చెందాలని పరితపించే వారని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, నిరుపేద కుటుంబానికి చెందిన బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించు కోవాలని తెలిపారు. మల్లంపల్లి ప్రాంతంలో సిమెంటు తయారీకి ముడి సరుకులు అశేషంగా ఉందని, రానున్న రోజుల్లో ఈ ప్రాంతంలో పరిశ్రమలు నెలకొలి ్ప ప్రజలకు ఉపాధి కల్పనకు కృషి చేస్తామని అన్నారు. సిఎం కేసిఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, యాభై ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని, పదేళ్లలో ఎమ్మెల్యే సీతక్క ప్రజలకు చేసింది ఏమీ లేదని, ఫొటోలకు ఫోజులు ఇవ్వడం తప్పా అని వారు ఆరోపించారు. మల్లంపల్లి మండలంగా ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు ఎంతో రుణపడి ఉన్నారని, వచ్చే ఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ గెలిపించుకోవాలని, కారు గుర్తుకు ఓటు వేయాలని వారు ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడో ్క చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్



నాయక్, మల్లంపల్లి సర్పంచ్ చంద కుమార స్వామి, ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు చిదర సంతోష్, యువజన నాయకులు, మండల, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతికి మద్దతు ప్రకటించిన ముదిరాజు మహాసభ

**సొంత గూటికి చేరిన రామప్ప మాజీ చైర్మన్ అనిల్**

**గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ**

*ములుగు, నవంబర్ 21, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా ముదిరాజ్ మహా సభ జిల్లా అధ్యక్షులు ఏర్ల వెంకన్న ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతికి మద్దతు పలికారు. రామప్ప మాజీ చైర్మన్ కలాలి అనిల్ గతంలో బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక పాత్ర



పోషించారు. ఇటీవల ఆయన బిజెపి పార్టీలో చేరి తిరిగి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పు కున్నారు. ఈ నేపథ్యంలో అనిల్‌తో పాటు, వెంక న్నలు మాట్లాడుతూ కేసిఆర్ ముది రాజుల సంక్షేమానికి ఎంతగానో చేశారని అన్నారు. ములుగు నియోజక వర్గంలో సుమారు 40 వేల మది ముది రాజు ఓటుబ్యాంకు ఉందని, ప్రతి గ్రామంలో ముదిరాజులు బడే నాగజ్యోతికి మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అజ్మీర ధరంసింగ్, గోనెల భరత్ ముదిరాజు, మోరే రాజయ్య ముదిరాజు, రాజు నాయక్‌పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## రోడ్డుపై భద్రత అవగాహన ర్యాలీ

*ప్రభాతవార్త-సుబేదారి:*

హనుమ కొండ నక్కల గుట్టలోని శ్రీ చైతన్య విద్యా సంస్థల యొక్క విద్యార్థిని విద్యార్థులు మంగళ వారం రోడ్డు భద్రతపై అవ గాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు హెల్మెట్ తప్పక ధరించాలి, వాహనాలపై వేగంగా వెళ్లకూడదు, ట్రిపుల్ రైడింగ్ చేయకూడదు అనే నినాదాలు చేస్తూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ట్రాఫిక్ సిఐ, ఎస్ఐ, కానిస్టేబుల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## జాతీయ పోటీలకు ఎంపికైన టీఎస్ఆర్‌జెసి విద్యార్దిని

*హసన్‌పర్తి,ప్రభాతవార్త*





డిసెంబర్ నెలలో నిర్వహించనున్న జాతీయ ఈత పోటీలకు హసన్‌పర్తిలోని టిఎస్ఆర్‌జెసి కళాశాలకు చెందిన కడార్ల స్నావేస్ల ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ హిందూమతి తెలిపారు. నవంబర్ 16నుండి 18 వరకు హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో స్నావేస్ల పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచడంతో పాటు మూడు సిల్వర్ మెడల్ సాధించి సెలక్టర్ల దృష్టిని ఆకర్షించింది. రాష్ట్రస్థాయిలో సిల్వర్ మెడల్ సాధించిన స్నావేస్లను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు సెలక్షన్ కమిటీ సభ్యులు తెలిపినట్లు వారు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో మూడు పథకాలను సాధించి కళాశాలకు పేరు ప్రతిష్టలు తీసుకొచ్చిన విద్యార్థిని స్నావేస్లను కళాశాల ప్రిన్సిపల్‌తో పాటుపిఈటి సాంబయ్య, సిబ్బంది అభినందించారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపల్ హిందూమతి మాట్లాడారు. భవిష్యత్‌లో మరిన్ని పోటీలలో రాణించి అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మరోసారి 'ఆరూరి'ని గెలిపించండి

**ఐనవోలులో జోరుగా బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం**

*ఐనవోలు,ప్రభాతవార్త*

మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం మంగళవారం జోరుగా నిర్వహించారు. ఈ ప్రచార కార్య క్రమానికి ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు ,వైస్ ఎంపీపీ తంపుల మోహన్, జడ్పీ కో-ఆప్షన్‌మెంబర్ ఉస్మాన్‌అలీ, మండల పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి శంకర్‌రెడ్డిలు పాల్గొని ఓటర్లకు బిఆర్ఎస్ కరపత్రంతో పాటుబ్యాలెట్ నమూనాపై అవగాహన కల్పిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి అరూరి రమేష్‌ను గెలిపించాలని అభ్యర్ధించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రజా సంక్షేమ పథకాలే ఎమ్మెల్యే అభ్యర్ధి అరూరి రమేష్‌ను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. అరూరి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్ మునిగాల సమ్మయ్య, సర్పంచ్ జన్ను కుమారస్వామి, ఉపసర్పంచ్ అడ్డగుడి సతీష్, నాయకులు కొత్తూరి మధుకర్, వడిచర్ల శ్రీనివాస్, పల్లకొండ సురేష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రఘునాథపల్లి కాటన్ మిల్లుల్లో ఐటీ దాడులు

**రఘునాథపల్లి, నవంబరు 21 ప్రభాతవార్త :**

ఎన్నికల కోడ్ నియమావళి అమలులో ఉన్నందున జనగామ జిల్లా రఘునాథపల్లి మండలకేంద్రంలోని మూడు కాటన్ మిల్లుల్లో ఐటీ దాడులు కొనసాగించారు. కాటన్ మిల్లుల యజమానుల నుంచి బ్యాంకు ద్వారా కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతుండడంతో అనుమానం వచ్చిన ఐటీ అధికారులు రాజకీయ నేతలతో ఏమైనా మిల్లు యజమానులకు సంబంధాలు ఉన్నాయా లేక పత్తి అమ్మగా వచ్చిన రైతుల సొమ్మేనా అనే కోణంలో మంగళవారం ఉదయం 8గంటలకు ఐటీ అధికారులు మూడు వాహనాల్లో భారీ బందోబస్తు మధ్య మండలకేంద్రంలోని సిరి



కాటన్ జిన్నింగ్ ఇండస్ట్రీస్, హరిహర కాటన్ జిన్నింగ్ ఇండస్ట్రీస్, శ్రీనివాస కాటన్ జిన్నింగ్ ఇండస్ట్రీస్‌లలో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆసమయంలో మిల్లులో పనిచేస్తున్న సూపర్‌వైజర్, ఇతర సిబ్బందినుంచి సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని ఆఫీస్ రూమ్‌లోగల రికార్డులను ముమ్మరంగా ఐటీ అధికారులు పరిశీలించారు. ఇంకోవైపు సిరి కాటన్ మిల్లులోకి ప్రవేశించిన అధికారులు ప్రధాన గేటును లాక్‌చేసి బయట నుంచి కొత్తవారు లోనికి రాకుండా, లోపల ఉన్నవారు బయటకు వెళ్ళకుండా గట్టిభద్రత చర్యలు చేపట్టారు. ఉదయం వేళ కావడంతో మిల్లు యజమాని అందుబాటులో లేరు. ఐటీ అధికారుల వెంట సీఆర్‌పీఎఫ్ బలగాలు కూడా పెద్దఎత్తున రావడం జరిగింది. సిరికాటన్ మిల్లు యజమాని సునీల్ నర్సంపేటకు చెందినవారు కాగా, ఆయన ఇటీవలే రఘునాథపల్లి మండలకేంద్రంలో ఈ జిన్నింగ్ మిల్లును ఏర్పాటుచేశారు. పూర్తి వివరాలకోసం ఐటీ అధికారులను వివరణ కోరగా వారు అందుకు నిరాకరించారు.



## ధన్వంతరి జయంతిని పురస్కరించుకుని క్యాలెండర్ ఆవిష్కరణ



**జనగామ టౌన్, నవంబరు 21 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా నాయీబ్రాహ్మణసంఘం కేంద్ర కార్యాలయంలో ధన్వంతరి జయంతిని పురస్కరించుకుని సంఘం సభ్యులు క్యాలెండర్ ఆవిష్కరించారు. మంగళవారం జనగామ జిల్లాకేంద్రంలోని నాయీబ్రాహ్మణ సంఘం కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాయీబ్రాహ్మణ కులదైవం ధన్వంతరి జయంతి సందర్భంగా గ్రామ గ్రామాన ధన్వంతరి విశిష్టత తెలిసేలా, ఆయుర్వేద వైద్యంలో అంతర్భాగంగా ఉన్న పారా మెడికల్ పనితనాన్ని మంగళవారం చేసే పనిలో ఉందనేది సమాజానికి చాటిచెప్పేలా ప్రతీ షాపులో నాయీబ్రాహ్మణులు సామాజిక వైద్యులు అనే క్యాలెండర్ ఉండాలని క్యాలెండర్ ఆవిష్కరించినట్లు సంఘం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జిల్లెల్ల గణేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అభినాష్, కోశాధికారి అరిగెలశ్రీరాం, సలహాదారు ప్రభాకర్, సత్యం, జిల్లా నాయకులు మల్లేశ్, శ్రీను, వెంకటస్వామి, వీరస్వామి, భిక్షపతి, ఆనంద్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత ఎన్నికల విభాగం సిబ్బందికి శిక్షణతరగతులు

**జనగామ టౌన్, నవంబరు 21 ప్రభాతవార్త :**

రెండవ విడత ఎన్నికల విభాగం సిబ్బందికి శిక్షణతరగతులను మాస్టర్ ట్రైనర్స్ అందించారు. మంగళవారం పట్టణంలోని ఏబీవీ డిగ్రీ కాలేజీలో రెండవ విడత ఎన్నికల విభాగం సిబ్బంది పీఓ, ఏపీవోలు 309మంది సిబ్బందికి మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ తరగతులు అందచేశారు. ఈసందర్భంగా పోలింగ్‌స్టేషన్ ఏర్పాటు, పోలింగ్ సమయానికి 90నిముషాల ముందు ఈవీఎం, వీవీప్యాట్‌లతో మాక్‌పోల్ నిర్వహించడం, వాటి స్లిప్‌లతో కంట్రోల్ యూనిట్‌లో ఫలితాలను సరిపోల్చడం, సీయు నుంచి మాక్‌పోల్ ఫలితాలను తొలగించడం, ఓట్ల గోప్యతపై అభ్యర్థులు, పోలింగ్‌ఏజెంట్లకు వివరించడం, ఎన్నికల ప్రకటనను గట్టిగా చదవడం, ఈవీఎం, వీవీప్యాట్ యంత్రాలను సరైన కేరియింగ్ కేసుల్లో సీల్‌చేయడం, పోలింగ్ ఏజెంట్ల సంతకాలు తీసుకోవడం , మొత్తం ఎన్నికల సామాగ్రిని సేకరణ కేంద్రంలో డిపాజిట్ చేయడానికి భద్రత కాన్వాయ్‌తోపాటు వెళ్లడం తదితర వివరాలతో కూడిన సబ్జెక్టును పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ ఇచ్చారన్నారు. ఈ శిక్షణ తరగతులలో జనగామ రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీఈవో కె.రాము, డీపీవో వినోద్‌కుమార్, చౌడేశ్వరి, మాస్టర్స్ ట్రైనర్స్ ఎం.రామరాజు, కె.కోటయ్య, సామ్యూల్ ఆనంద్, మధుసూదన్, సురేందర్‌రెడ్డి, ఉగ్ర రాములు, నరసింహామూర్తి, నరేందర్, కె.శ్రీనివాస్, కుమారస్వామి, శ్యామ్మోహన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



# చెక్‌పోస్టును తనిఖీచేసిన జిల్లా ఉప ఎన్నికల అధికారిణి



**జనగామ, నవంబరు 21 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా పెంబర్తిలోని కౌంటింగ్ కేంద్రం, పోలీస్ చెక్‌పోస్టును జిల్లా ఉప ఎన్నికల అధికారిణి సుహాసిని తనిఖీచేశారు. మంగళ వారం పెంబర్తిలోని కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించిన అనంతరం చెక్ పోస్టును తనిఖీచేసి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశాల మేరకు జిల్లాలో ఎన్నికల విధులు పకడ్బందీగా నిరంతరం షిఫ్టుల వారీగా సిబ్బందిని నియమించి ఎన్నికల నిబంధనల ప్రకారం చెక్‌పోస్టులను నిర్వహించడం జరుగుతుందన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఉషాదయాకర్‌రావు




**పాలకుర్తి, నవంబరు 21 ప్రభాతవార్త :**

పాలకుర్తి మండలకేంద్రానికి చెందిన మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జీడి సంజయ్ దంపతుల కుమార్తె వేదశ్రీ మొదటి జన్మదిన వేడుకలు స్థానిక మాంగళ్య ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్‌రావు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపి చిన్నారిని దీవించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్‌కుమార్, జీడి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## సువర్ణ పుష్పాలతో అష్టదళ పాదపద్మారాధన సేవ



**చిల్పూర్, నవంబరు 21 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం శ్రీబుగులు వెంకటేశ్వరస్వామి సన్నిధిలో మంగళవారం రోజున స్వామివారికి సువర్ణ పుష్పాలతో అష్టదళ పాదపద్మారాధన సేవ నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కమిటీ సభ్యులు రమేష్, రాజశేఖర్ వీరన్న, విశాల్, ఆలయ అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, బి.రవీందర్‌శర్మ, కృష్ణమాచార్యులు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**బచ్చన్నపేట, నవంబరు 21 ప్రభాతవార్త :**

మండలంలోని వడ్లకొండ మేటికేశ్వాపూర్ గ్రామానికి చెందిన ఎర్రోల్ల యాదగిరి కుమారుడు మరణించగా వారి కుటుంబానికి కాంగ్రెస్‌పార్టీ సీనియర్ జిల్లా నాయకులు



జంగిటి విద్యానాథ్ మంగళవారం పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కుటుంబాలను ఆదుకోవడంలో ముందుంటానని అన్నారు. కార్యక్రమంలో అరగొండ వర్మ రాములు, నిమ్మ శ్రావణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ చారిటబుల్ ట్రస్టు చేయూత

**పాలకుర్తి, నవంబరు 21 ప్రభాతవార్త :**

పాలకుర్తి పట్టణకేంద్రానికి చెందిన కమ్మగాని శ్రీను అనారోగ్యంతో మరణించగా కుటుంబాన్ని పరామర్శించి యాభై కేజీల బియ్యం, నిత్యావసర సరుకులను జీడి. వేదశ్రీ సంజయ్ మొదటి పుట్టినరోజు సందర్భంగా బాధిత కుటుంబానికి ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్ అందచేశారు. కార్యక్రమంలో మృతుడి కుటుంబ సభ్యులు రాపాక అశోక్, కమ్మగాని రమేష్, ముద్దరబోయిన సంతోష్, చెరిపల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా ఓటు వేయండి

– న్యాయం, ధర్మం వైపు నిలబడండి

– కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు నవంబర్ 21 ప్రభాతవార్త

మునుగోడు మండలంలోని రత్తిపల్లి, గంగోరిగూడెం, జమస్తాన్‌పల్లి, గుండ్లోరిగూడెంలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మితోపాటు కోడలు తరుణ్యారెడ్డి, జడ్‌పిటిసి నారబోయిన స్వరూపరాణి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించి గ్రామాల్లో గడప గడపకుతిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోడు ను దత్తత తీసుకుంటున్నామని చెపి ్ప ఉప ఎన్నికల్లో హామీ ఇచ్చి బిఆర్ఎస్ నాయకులు మోసం చేశారన్నారు. రాజ గోపాల్‌రెడ్డి ఎలాంటివారో మునుగోడుకే కాదు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి తెలుసన్నారు. ఎక్కడ ఉన్నా న్యాయం, ధర్మం అభివృద్ధి కోసం పోరాడి మరో సారి మీ వద్దకు వచ్చిన రాజగోపాల్‌రెడ్డిని ఆదరించి మునుగోడు అభివృద్ధికి బాటలు వేసుకోవాలన్నారు. కుటుంబం కంటే నియోజకవర్గ ప్రజల కోసం తపించే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించుకోవలసిన అవసరం ఈ ప్రాంత ఓటర్లకు ఉందన్నారు. తెలంగాణ



మొత్తం బిఆర్ఎస్ పాలనలో దోపిడీలకు నిలయంగా మారిందని, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు, పేదలకు రేషన్‌కార్డులు ఇచ్చే దిక్కే లేకుండా పోయిందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్‌పార్టీ ఆలోచించి ఆరు గ్యారంటీల అభివృద్ధి పథకాలను తీసుకొచ్చిందని ఓటర్లు ఆలోచించి హస్తం గుర్తుపై ఓటు వేసి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీమనపల్లి సైదులు, సీనియర్ నాయకులు పోలగాని సత య్యం, మాదగోని

# బొల్లం మల్లన్న నీ హస్తపు రేఖలు కోదాడను మార్చేసింది

–అనంతగిరి మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు

గుగులోతు శ్రీనివాస్ నాయక్

అనంతగిరి ప్రభాతవార్త:

కోదాడ నియోజకవర్గాన్ని ఎవరు ఊహించని విధంగా అభివృద్ధి చేసి చూపించిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, మల్లన్న గెలుపు మరో మారు ఖాయమని అనంతగిరి మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోతు శ్రీనివాస్ నాయక్ ధీమా వ్యక్తం చేశారు. పేదింటి నుండి అనుకునే స్వభావం, అన్నదమ్ముల్లాగా కలిసి ఉండే గుణం, నేనున్నానంటూ ఆప్యాయై ముందుకొచ్చిన నిస్వార్థశైలి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అని కొనియాడారు. మునుపెన్నడు చేయని అభివృద్ధి, బొల్లం మల్లయ్య యాదవ్ హస్తపు రేఖలు కోదాడను మార్చేసిందని అన్నారు. ఆనాడు ఎట్లా ఉండే కోదాడ, ఈనాడు ఎట్లా ఉంది కోదాడ, కోదాడ నియోజకవర్గం అభివృద్ధి చేసిన ఘనత మల్లం యాదవ్‌కే దక్కిందని కొనియాడారు. కేసీఆర్ అడుగుజాడల్లో నిలుస్తూ కోదాడకు వంద పడకల ఆసుపత్రిని తెచ్చిన ఘనత దక్కిందని అన్నారు. అసెంబ్లీలో కోదాడ నియోజకవర్గం అభివృద్ధి కొరకు గళ్ళంమెత్తి బీటీ రోడ్లు, సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు, తండాలను, గ్రామాలను అభివృద్ధి కొరకై పాటుపడిన వ్యక్తి బొల్లం మల్లయ్య యాదవ్ అని అన్నారు. అలాంటి వ్యక్తిని మరోసారి గెలిపించి, అసెంబ్లీకి పంపాలని కోదాడ నియోజకవర్గ ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే గెలిచిన తరువాత బెంగళూరు, గోవాలో పదవి కాలం అనుభవిస్తారు. ప్రజలను పట్టించుకోరు, కావున నియోజకవర్గ ప్రజలు తమ అమ్మూలమైన ఓటును మన కంటి ముందు ఉండే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించగలరని ప్రజలను కోరారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవాలి

కోదాడ రూరల్ ప్రభాతవార్త:

ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలను, మెడికల్ బిల్లులను మంజూరు చేయాలని ఎస్‌టియు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సదానంద గౌడ్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని పేరిక హాస్టల్ భవన్‌లో సూర్యాపేట జిల్లా ఎస్‌టియు ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ ఉపాధ్యాయుల బాధ్యత అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం లో రాష్ట్రంలో ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం అగ్రస్థానంలో ఉంద న్నారు. జిల్లా నూతన కార్యవర్గం ఉపాధ్యాయ సమస్యలను పరిష్క రించి సంఘాన్ని బలోపేతం చేయాలన్నారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా ఒరుగంటి నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బంధం వెంకటేశ్వర్లు, ఆర్థిక శాఖ కార్యదర్శిగా రూప్లా నాయక్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. జిల్లాలో సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఎన్నికల పరిశీలకులుగా నల్లగొండ యాదాద్రి భువనగిరి జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు





కొనకంచి వీర రాఘవులు, కల్లూరి రమేష్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఒరుగంటి నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బంధం వెంకటేశ్వర్లు, జిల్లాలోని పలు మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా బాధ్యులు, రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సామూహిక గోపూజ

కోదాడ రూరల్ ప్రభాతవార్త:

గోపాష్టమి పర్వదినం సందర్భంగా మున్సిపల్ పరిధిలోని తమ్మర బండ పాలెం గ్రామంలో జాఖోటియా జన ఆయుర్వేద కళా సర్గమ్ నందు గో సంవర్ధన పరిశద్, విశ్వ ఆయుర్వేద పరిశద్ ఆధ్వర్యంలో సామూహిక గో పూజ కార్యక్రమం జరిగింది. పట్టణానికి చెందిన ఇమ్మడి అనంత చక్రవర్తి సౌందర్య దంపతులచే అర్చకులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. హిందూ మతంలో గోవుకు ప్రాశస్త్యమైన స్థానం ఉందన్నారు. గోమాతను పూజిస్తే ముక్కోటి దేవతలను పూజించిన పూజాఫలం కలుగుతుందన్నారు. గోపూజతో మానసిక ప్రశాంతతో పాటు పలు శారీరక రుగ్మతలను నయం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే వెనెపల్లి చందర్ రావు, గోవా ఎమ్మెల్యే టీ.ఉల్లాస్, డాక్టర్ ఎన్.సీ.రంగాచార్య, డాక్టర్ సురేష్, జకోటియా డాక్టర్ నిరంజని, జకోటియా డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర, కనగాల నారాయణ, యశ్వంత్, కోదాడ వాసవి యూత్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు భరత్ కుమార్, నవీన్, యాదా కిరణ్, నాగ అఖిల్, శ్రీకాంత్, సూర్య, ఫణి తదితరులు పాల్గొన్నారు.



# బాలికను అభినందించిన నాయకులు



నడిగూడెం, నవంబర్ 21 ప్రభాతవార్త:

ప్రకృతి పాత్ర అనే అంశంలో రా ష్ట్రస్థాయిలో ఉపన్యాస పోటీలో బహుమతి సాధించిన స్థానిక బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థిని షేక్ నజ్మీన్‌ను మంగళవారం బిఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మా నించారు. పట్టు శాలువాతో సనా ్మనించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయిలో ప్రథమస్థానం సాధించడంతో పాటు రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతిని గెలుచుకోవడంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చంద్రయ్య, రమణారావు, ఉపేందర్, సుధాకర్, బొల్లం శ్రీనివాస్, జలీల్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నడిగూడెం, నవంబర్ 21 ప్రభాతవార్త:

మండలంలోని వివిధ గ్రామాలల్లో బిఆర్ఎస్ నాయకులు మంగళవారం అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేపట్టారు. నడిగూడెం, చాకిరాల, రామాపురం, రత్నావరం, సిరిపురం, వల్లాపురం తదితర గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. మెనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తూ మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు చంద్రయ్య, ఎం.రమణారావు, బోనగిరి ఉపేందర్, సుధాకర్, జలీల్, బొల్లం శ్రీను, గంగరాజు, వీరబాబు, ధనయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ యోగాసనాల పోటీకి ఎంపిక

నడిగూడెం, నవంబర్ 21 ప్రభాతవార్త:



యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అస్సాం రాష్ట్రం గౌహతీలో ఈనెల 23 నుండి 26వరకు జరగనున్న 48వ జాతీయ యోగాసనాల పోటీలకు మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన రణబోతు జైదీప్‌రెడ్డి ఎంపికైయ్యారు. అండర్ –10 గ్రూపు విభాగంలో పోటీ పడేందుకు జైదీప్‌రెడ్డి వెళ్లనున్నారు. తెలంగాణ రాష్ట్రం తరపున సూర్యాపేట శ్రీస్వామి నారాయణ గురుకుల ఇంటర్నేషనల్ స్కూల్‌లో జైదీప్‌రెడ్డి నాల్గవ తరగతి చదువుతున్నారు. జాతీయ యోగాసనాల పోటీకి ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, నారాయణపురం గ్రామస్తులు అభినందించారు. మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.




# మూడవ సారి సీఎం కేసిఆర్

**చరిత్ర సృష్టించడం ఖాయం**
**సీఎం కేసిఆర్ మైనార్టీలకు పెద్ద పీట**
**ఆత్మీయ సమ్మేళనంలో హోం మంత్రి మహమూద్ అలీ**

*భూపాలపల్లి, నవంబర్21, ప్రభాతవార్త*



సీఎం కేసిఆర్ ముస్లీం, మైనార్టీలు పెద్ద పీట వేసి నందున మూడవసారి ముచ్చటగా సీఎం కావటం ఖాయమని తెలంగాణ రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన ముస్లీం, మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ, ఎంఎల్‌సీ బస్వరాజు సారయ్య, భూపాలపల్లి నియోజక వర్గ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 60 ఏళ్ల పాలనలో కాంగ్రేస్ ప్రభుత్వం మైనార్టీల కోసం చేసింది ఏమి లేదని, ముస్లీంలు అంటే ఓల్డ్ సీటి అనే ముద్ర వేసిన పార్టీలకు పక్కన పెట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సీఎం కేసిఆర్ అధికారంలోకి వచ్చిన అనంతరం ముస్లీంలకు పెద్దపీట వేసి అనేక పధకాలను అమలు చేయటం జరిగిందని అన్నారు. ముస్లీంల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, షాదీముబారక్ వంటి అనేక పధకాలను అమలు చేశారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది ముస్లీం, మైనార్టీలు హాజరయ్యారు.

# కూసుకుంట్ల గెలుపుకోసం కుటుంబ సభ్యుల ముమ్మర ప్రచారం

*మర్రిగూడ,21నవంబర్,ప్రభాతవార్త:*

మునుగోడు నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపుకోసం ఆయన కుటుంబ సభ్యులు మంగళవారం మర్రిగూడ మండల కేంద్రంలో స్థానిక మండల నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడగడపకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి కూసుకుంట్ల అరుణ, కోడలు స్రవంతి, కూతురు రమ్య ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన మెనిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ వారు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సతీమణి అరుణ మాట్లాడుతూ కుటుంబ సభ్యులకంటే ప్రజలకోసం తన సమయాన్ని కేటాయించి వారి బాగోగులు చూస్తూ వారి సమస్యలకు ప్రాధాన్యత ఇస్తున్నారని , అలాంటి మంచి వ్యక్తిని మరోసారి నియోజకవర్గ ప్రజలు ఆదరించి గెలిపించాలని , నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకోవడానికి సహ కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ సర్పంచ్ నల్ల యాదయ్య గౌడ్, తోటకూరి శంకర్, జెడ్పీటిసి పాశం సురేందర్‌రెడ్డి, కొనుగోటి రామారావు, టౌన్ అధ్యక్షులు రాపోలు యాదగిరి, బచ్చు రామకృష్ణ, కొలు కులపల్లి యాదయ్య, కొండూరు మాజి సర్పంచ్ ఉడుగు అంజనమ్మ, పగ డాల రఘు, అరకోటి వెంకటేశ్వర్లు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# సింగరేణి ఉద్యోగుల సంక్షేమంకు మోడీ భరోసా

**=మోడీ ప్రకటనతో గని కార్మికుల సంతోషం**
**=బిఎంఎస్ బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్**

*భూపాలపల్లి, నవంబర్21, ప్రభాతవార్త*

దేశ ప్రధాని సింగరేణి కార్మికులకు ఇచ్చిన భరోసాతో ఎంతో సంతోషంగా ఉన్నారని, వచ్చే రోజులలో తెలంగాణలోని సింగరేణి మనుగడకు అనేకమైన నిర్ణయాలు తీసుకున్నారని బిఎంఎస్ భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ అన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం ప్రధానమంత్రి అనేకమైన ప్రకటనలు చేసినందున తెలంగాణలో ఈనెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి బ్రహ్మరథం పట్టడం కోసం ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. ఇందులో ప్రధానంగా తెలంగాణలోని సింగరేణి పరిశ్రమను ప్రవేటీకరించకుండా కట్టుబడి ఉన్నామని, ఈ విషయంలో తెలంగాణ ప్రజలకు బలమైన హామీ ఇవ్వటం జరిగిందని అన్నారు. సింగరేణి కార్మికులకు ఆర్ధికంగా ఇబ్బందిగా మారిన ఆదాయపు పన్ను రియంబర్స్‌మెంట్ విషయంలో నిర్ణయం ప్రకటిస్తామని వెల్ల డించారని తెలిపారు. సింగరేణి కార్మికుల పించన్ల సమస్య పరిష్కారం కోసం, సవరణల



కోసం నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తామని, సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల కోసం ఒక యూనివర్సిటి, సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వటం జరిగిందని వెల్లడించారు. సింగరేణి కాలరీస్‌లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను కోలిండియా మాదిరిగా పెంచటం కోసం చర్యలు తీసుకుంటామని, సమాన పనికి సమాన వేతనం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రకటించారని తెలిపారు. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లో గల బొగ్గు బ్లాకుల వేలంలో సింగరేణి బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్వహించే వేలం ప్రక్రియలో చురుగ్గా పాల్గొంటామని ప్రకటించారని వెల్లడించారు. అంతే కాకుండా తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన నెలలోపు 9 ఏళ్లలో జరిగిన ఆర్ధిక నిధుల దుర్వినియోగం విషయంలో ఆడిట్ చేపట్టి శ్వేతపత్రం విడుదల చేస్తామని, అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇందుకోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తామని మోడీ హామీ ఇవ్వటం జరిగిందన్నారు. తెలంగాణ యువతకు న్యాయం చేయటం కోసం 2014 నుండి జరిగిన అన్ని నియామకాలపై సీబీఐ విచారణ చేపట్టి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారన్నారు. సింగరేణికి బకాయి పడిన తెలంగాణ ప్రభుత్వ అనుబంధ సంస్థలైన టిఎస్ జెన్‌కో, ట్రాన్స్‌కో నుండి రావల్సిన 25 వేల కోట్ల రూపాయలను అధికారంలోకి రాగానే చెల్లించే విధంగా చర్యలు తీసుకోని సింగరేణిని ఆర్ధికంగా ముందుకు తీసుకుపోతామని ప్రధానమంత్రి సింగరేణి కార్మికుల కుటుంబాలకు హామీ ఇవ్వటం జరిగినందున ఈ ఎన్నికల్లో బీజేపి పార్టీని గెలిపించాలని ప్రధానమంత్రి మోడీ కోరుతున్నారని అప్పాని శ్రీనివాస్ వివరించారు.

# ప్రచారంలో దుసుకుపోతున్న బీజేపీ అభ్యర్థి కీర్తీరెడ్డి





*భూపాలపల్లి, నవంబర్21, ప్రభాతవార్త*

భూపాలపల్లి నియోజక వర్గ బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తీరెడ్డి ఎన్నికల ప్రచారంలో దుసుకుపోతున్నారు. భూపాలపల్లి నియోజక వర్గంలోని చిట్యాల, రేగొండ, టేకుమట్ల, గణపురం, శాయంపేట, మొగుళ్లపల్లి, గోరికొత్తపల్లి, భూపాలపల్లి మండలాలలో తనదైన శైలీలలో బీజేపి భరోసా యాత్ర పేరుతో గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం, నరేంద్రమోడి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ తెలంగాణ రాష్టంలో అధికారంలోకి వస్తే సకల జనుల సౌభాగ్య తెలంగాణగా మార్చుతామని పేర్కొంటూ ప్రచారం నిర్వహిస్తుండటంతో ప్రజల నుండి మంచి స్పందన లభిస్తున్నది. నియోజక వర్గంకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అధికంగా మహిళలు తోడు వస్తుండటంతో ప్రచారంను ముమ్మరం చేశారు. అదే విధంగా భూపాలపల్లి సింగరేణి కార్మిక వాడలతో పాటు గనులు, డిపార్ట్‌మెంట్‌లలో బీఎంఎస్ బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్, ఇతర కార్మిక నాయకులతో కలసి ప్రచారం నిర్వహిస్తుండటంతో పాటు కార్మిక వాడలలో నారీ బేరి కార్యక్రమంను నిర్వహించగా అత్యధికంగా మహిళలు హాజరై మహిళ ఎంఎల్‌ఏగా గెలిపిస్తామని భరోసా ఇవ్వటం జరుగుతున్నది. ఈనెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో భూపాలపల్లి నియోజక వర్గం నుండి కమలం పువ్వు గుర్తుపై పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి అభివృద్ధి చేసేందుకు అవకాశం కల్పించటంతో పాటు బీసీ సీఎంను చేసేందుకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో పీఎం నరేంద్రమోదీ స్పష్టమైన హామీ ఇచ్చినందున ఆ వర్గంకు చెందిన ఓటర్లు బీజేపిని గెలిపించాలని కోరుతున్నారు.





# బీసీ సీఎం కోసం బీజేపిని గెలిపించాలి

*భూపాలపల్లి, నవంబర్21, ప్రభాతవార్త*

బీసీ ముఖ్యమంత్రి కావాలంటే బీజేపి అభ్యర్ధిని గెలిపించాలని భూపాలపల్లి నియోజక వర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. బీజేపి అనుబంధ ఓబీసీ మోర్చా జిల్లా అద్యక్షుడు దొంగల రాజేందర్ ఆద్వర్యంలో పట్టణంలోని కాకతీయకాలనీలో బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రేస్, బిఆర్ఎస్ పార్టీలు బీసీల పట్ల చిన్నచూపు చూస్తున్నారని, రాష్ట్రం లో అధికంగా జనాభా కలిగిన బీసీలకు రాజ్యాధికారం దక్కాలంటే బీజేపికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాక రాణి, నాగమల్లిక, మల్లిశ్వరి, రేగల్ల రవీందర్, కంచం నర్సింహామూర్తి, మనోహర్‌రెడ్డి, ఆవుల సంతోష్, తాండ్రహరీష్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఆరు గ్యారెంటిలతోనే మురళినాయక్ గెలుపు

-బిఆర్ఎస్ అవినీతిని అంతంచేద్దాం.. కాంగ్రెస్‌కు పట్టం కట్టాలి



మహబూబాబాద్,నవంబర్21,(ప్రభాతవార్త)

కాంగ్రెస్‌పార్టీ అధినాయకత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటి పథకాలే మహబూబాద్ కాంగ్రెస్ అభ్యర్థి మురళినాయక్‌ను గెలిపిస్తాయని ఆయన సతీమణి ఉమామురళినాయక్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని పలు వార్డులలో సిపిఐ నాయకులు అజయ్‌సారథితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల నుండి బిఆర్ఎస్ చేయని అవినీతి అంటూ లేదని త్వరలో



జరుగబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని పక్కనున్న ఆకేరు వాగులో కలుపాలని ఆమె పిలుపునిచ్చారు. గడపగడపకు తిరిగి ఆరు గ్యారెంటిలను ప్రజలకు వివరించి విస్తృతంగా ప్రచారం చేశామన్నారు. కాంగ్రెస్ ప్రచారానికి ఎటువంటి పిలుపు లేకున్నా ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పార్టీకి అండగా ఉంటామని భరోసా కల్పించడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాలు ఏం చేయాలో తోచక అయోమయంలో పడ్డారని కాంగ్రెస్ గెలుపు ఎప్పుడో ఖారారైందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు రూ.2500, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. రైతుభరోసా కింద రైతులకు, కౌలు రైతులకు రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, వరిపంటకు బోనస్‌గా రూ.500 కేటాయిస్తామన్నారు. గృహజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి రూ.200యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా ఇల్లులేని వారికి ఇంటి స్థలాన్ని కేటాయించి రూ.5లక్షలు అందజేస్తామన్నారు. ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలాన్ని కేటాయిస్తామన్నారు. యువ వికాసం కింద విద్యార్థులకు రూ.5లక్షల విద్యాభరోసా కార్డు, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. చేయూత పథకం కింద రూ.4వేల పెన్షన్ అందజేస్తామన్నారు. రూ.10లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా కల్పిస్తామన్నారు. అసెంబ్లి ఎన్నికలకు సమయం లేనందున ప్రతి నాయకుడు, కార్యకర్తలకు కాంగ్రెస్ ఆరుగ్యారెంటిలను ప్రచారం చేసి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసేలా చైతన్యం కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, పోతురాజు, జిన్నారెడ్డిపద్మవెంకటేశ్వర్లు, లకావత్ పద్మ, మాలోతు నరేష్, శ్రావణ్, చారి, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అన్నివర్గాలకు న్యాయం

మహబూబాబాద్ రూరల్,నవంబర్21,(ప్రభాతవార్త)

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే అన్నివర్గాలకు సమన్యాయం



జరుగుతుందని మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని వి.ఎస్ లక్ష్మీపురం శివారు తండాలలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధితో పాటు తెలంగాణ జనసమితి జిల్లా నాయకులు పిల్లి సుధాకర్‌లతో కలసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బిఆర్ఎస్ అరాచక పాలన పెరిగిపోయిందని రాబోయే ఎన్నికల్లో ఓటు ద్వారా ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరుగ్యారెంటిలను వెంటనే అమలు చేస్తామన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు అనేక అక్రమాలకు పాల్పడ్డారని వారిని తరిమికొట్టాల్సిన బాధ్యతపై ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు మీసాల వెంకన్న, మాజీ సర్పంచ్ బయ్య గోవర్ధన్, నాయకులు ప్రకాష్‌రెడ్డి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకత్వం మద్దతుపై త్వరలో ప్రకటిస్తాం



మహబూబాబాద్, నవంబర్21,(ప్రభాతవార్త)

త్వరలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి నాయకత్వం ఏ పార్టీకి మద్దతు ఇవ్వాలో త్వరలో తెలియజేస్తామని మహబూబాబాద్ జిల్లా పార్లమెంటన అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్‌రావు తెలిపారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడిని ఎపిలో అక్రమ అరెస్ట్ చేయడంతో తెలంగాణ ఎన్నికల్లో పోటీ చేయలేదన్నారు. ఇట్టి విషయంపై ఈ నెల 24న సమావేశం ఏర్పాటు చేసి ఆ పార్టీకి మద్దతు ఇవ్వాలో తెలియజేస్తామన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ అధికార ప్రతినిధి ప్రేమ్‌చందర్‌వ్యాస్, పట్టణ అధ్యక్షుడు బొమ్మ వెంకటేశ్వర్లు, ఆయా మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే బిసిలకు న్యాయం

-మానుకోటలో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

-కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వినయ్‌కుమార్



మహబూబాబాద్, నవంబర్21,(ప్రభాతవార్త)

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలో బిసిలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పి.వినయ్‌కుమార్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళినాయక్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే బిసి డిక్లరేషన్ అమలు చేస్తామన్నారు. బిజెపి మాత్రం బిసిల ఓట్లను దండుకునేందుకు బిసిని ముఖ్యమంత్రిని చేస్తామని కపటప్రేమ చూపిస్తున్నారని ఆరోపించారు. ఏఐసిసి అగ్రనేత సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ సూచనల మేరకు బిసి డిక్లరేషన్ నిర్ణయం తీసుకున్నామన్నారు. బిసిలకు 34శాతం రిజర్వేషన్ కావాలని తాను ఇప్పటికే సుప్రీంకోర్టులో కేసు వేశానన్నారు. బిసిల సంక్షేమానికి ఏడాదికి రూ.20కోట్లు ప్రకటించి అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపి ఒకటే అని విమర్శించారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధులు మద్య శ్రీనివాస్‌రెడ్డి, అనిల్‌కుమార్, నాయకులు వాసుదేవరెడ్డి, నిరుడి లక్ష్మీనారాయణ, సురేష్, జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, మిట్టకంటి రాంరెడ్డి, దేవరం ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా కాట భాస్కర్

మహబూబాబాద్,నవంబర్21,(ప్రభాతవార్త)



మహబూబాబాద్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా పట్టణానికి చెందిన కాట భాస్కర్‌ను డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి మంగళవారం నియమించారు. ఈ సందర్భంగా కాట భాస్కర్ మాట్లాడుతూ.. నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. గతంలో విద్యార్థి దశ నుండి అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నానని, రెండు దఫాలుగా పట్టణ అధ్యక్షునిగా, వార్డు కౌన్సిలర్‌గా, ప్రజాప్రతినిధిగా సేవలందించానని ఆయన గుర్తుచేశారు. నాయకులను, కార్యకర్తలను కలుపుకొని ముందుకు వెళ్తానని, నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మురళినాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. సమయం లేనందున నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ప్రకటించి ఆరు గ్యారెంటిలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## 27న మానుకోటకు ప్రధాని రాక



ప్రభాతవార్త ప్రతినిధి మహబూబాబాద్

ఈనెల 27న మానుకోటలో జరగబోయే సకల జనుల విజయ సంకల్పసభకు భారత ప్రధాని నరేంద్రమోడి రానున్నారు.పియం రాకసందర్భంగా జరిగే సభాస్థలంను అట్లనే హెలీపాడ్ స్థలంను మంగళవారం మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి రామోహన్‌రావు మాజీ యంపి సురేష్‌రెడ్డి,మహబూబాబాద్



బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి జాటోత్ హుస్సేన్‌నాయక్ లు పరిశీలించారు. తాళ్లపూసపెల్లి రోడ్డువైపుగా ఉన్న ప్రాంతాన్ని సభకోసం ఎంపికచేసి పరిశీలించారు. ఈ సభకు రెండు నుండి 3లక్షల మందికి సరిపోయే విదంగా సభా స్థలం ఉండటం కోసం ఈ ప్రాంతాన్ని ఎంపిక చేశారు. ఈ సభాప్రాంగణంను పరిశీలించిన వారిలో మాజీఐఎఎస్ అధికారి రామచంద్రునాయక్, ఉమ్మడి జిల్లా మాజీఅధ్యక్షుడు యడ్లఅశోక్ రెడ్డి, జిల్లాఇన్‌చార్జీ ప్రభాకర్‌రెడ్డి, జిల్లాఅధ్యక్షుడు రామచందర్‌రావు ,శశివర్ధన్‌రెడ్డి ,డోర్నకల్ ఎమ్మెల్యేఅభ్యర్థి సంగీత అసెంబ్లీకన్వీనర్ యర్రంరెడ్డి సిద్దార్థరెడ్డి,జిల్లా కోశాధికారి శ్యాంసుందర్ శర్మ, కిరణ్,శోభన్ ,రమేష్‌తదితరులు ఉన్నారు.

## సిఎం సభకు తరలిన నాయకులు



కురవి,నవంబర్21,(ప్రభాతవార్త)

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మరిపెడలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు కురవి నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. సభకు వెళ్లిన వారిలో ఎంపిపి గుగులోతు పద్మావతి, మండలపార్టీ నాయకులు బజ్జూరిపిచ్చిరెడ్డి, తోట లాలయ్య, ముండ్ల రమేష్, గార్లపాటి వెంకటరెడ్డి, దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, గుగులోతు రవినాయక్, ఎంపిటిసి చిన్నం భాస్కర్, మేక నాగిరెడ్డి, తుకారం నాయక్, పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఎంపి పూజలు

కురవి,నవంబర్21,(ప్రభాతవార్త)



రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత మంగళవారం భద్రకాళిసమేత వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్రంలో సిఎం కేసిఆర్, డోర్నకల్‌లో రెడ్యానాయక్‌లు గెలువాలని ఆమె ఆకాంక్షించారు. ఆమె వెంట ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-మండల కేంద్రంలో విద్యార్థులచే అవగాహన ర్యాలీ**
**- స్వీప్ నోడల్ ఆఫీసర్ ప్రేమలత**

ఏటూర్‌నాగారం, నవంబర్ 21, ప్రభాతవార్త:




ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వీప్ నోడల్ ఆఫీసర్ ఇపి ప్రేమలత ఆధ్వర్యంలో ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో స్వీప్ ప్రత్యేక ఓటర్ల చైతన్య ర్యాలీని మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీలో ఓటు అనేది ఓ గుర్తింపు అని దాన్ని నమ్ముకోవాలి తప్ప అమ్ముకోకూడదని విద్యార్థులు నినాదాలు చేస్తూ వై జంక్షన్ కూడలి వరకు కళాకారులచే ఓటు హక్కు వినియోగంపై చైతన్య గీతాలు ఆలపిస్తూ ఈ ర్యాలీలో విద్యార్థులు మానవహారంగా నిర్వహించారు. అనంతరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జె. చిన్నా అధ్యక్షతన కళాశాల సమావేశ మందిరంలో నూతనంగా ఓటరుగా నమోదైనటువంటి విద్యార్థినీ, విద్యార్థులతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎలాంటి ప్రలోభాలకు లోనవమని, నీతి, నిజాయితీలతో మా విద్యార్థుల బవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని మేము, మా కుటుంబ సభ్యులు, మా చుట్టు పక్కల వారిని కూడా చైతన్యవంతుల్ని చేస్తామని తెలియజేశారు.



ప్రిన్సిపల్ చిన్నా మాట్లాడుతూ ఓటింగ్ సందర్భంగా నిస్పక్షపాతంగా వ్యవహరించాలని కుల, మత, బంధు ప్రీతి లేకుండా నిజాయితీతో వ్యహరించాలని సూచించారు. అలాగే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఘన్ సింగ్ మాట్లాడుతూ కొత్తగా ఓటు హక్కును వినియోగించుకోబోతున్న యువత అందరూ కూడా ం డబ్బుకు అమ్ముడు పోకుండా నిజాయితీతో వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా ఎన్నికల ఐకాన్ నియమితులు వివేక్ మాట్లాడుతూ యువత లక్ష్యాన్ని నిర్దేశించుకునేప్పుడు ఎట్టి పరిస్థితులలో వెనుకడుగు వేయవద్దని, అనుకున్నది సాధించే వరకు పట్టుదలతో శ్రమించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్వీప్ నోడల్ అధికారిణి ఇపి ప్రేమలత మాట్లాడుతూ ఎన్నికలు అనేవి కుల మతాలకు అతీయుతంగా జరుపుకునే ప్రజా స్వామ్య పండుగ అని నూతనంగా ఓటు నమోదైన యువతీ, యువకులు తమ ఓటు హక్కును ఎటువంటి ప్రలోభాలకు లోనవకుండా నిజాయితీగా వినియోగించుకోవాలని సూచించారు. సరైన నాయకుడిని ఎన్నుకొని సమాజాభివృద్ధికి ప్రశ్నించే గొంతుకగా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ( పొటెక్షన్ ఆఫీసర్ హరికృష్ణ, సఖి, లీగల్ ఆఫీసర్ కర్నె ప్రణయ్ ప్రసాద్, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్‌వైజర్ సుదర్శన్, కేసు వర్కర్ చంటి, డిగ్రీ కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## వృద్ధులు,దివ్యాంగులకు ఇంటి నుండే ఓటు

పెద్దవంగర,నవంబర్21,ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా దివ్యాంగులకు, వృద్దులకు ఫారం 12డి ద్వారా ఇంటి వద్ద నుండే ఓటు వేసే కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎంపిడివో వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని కొరిపల్లి, మోత్యతండా, ఆర్సీ తండా, పోచారం గ్రామాలలో రహస్య ఓటింగ్ పద్ధతిలో ఓటు వేయించారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని పోలీసు భద్రత నడుమ వీడియోగ్రఫి జరిపించిన అనంతరం బ్యాలెట్ బాక్సులను పాలకుర్తి రిటర్నింగ్ అధికారి ఎదుట జమచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శులు సురేందర్, రజిత, మణికుమార్, రమాదేవి, పోలీస్ సిబ్బంది, బిఎల్‌వోలు పాల్గొన్నారు.

## జోహార్ స్కూల్‌లో వైజ్ఞానిక ప్రదర్శన

వెంకటాపూర్, నవంబర్ 21, ప్రభాతవార్త :



వెంకటాపూర్ మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఉన్న జోహార్ స్కూల్‌లో మంగళవారం విద్యార్థులచే వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఆహారం, ఆరోగ్యం, రోడ్డు భద్రత, కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన, నివారణ విషయాలపై చార్టుల రూపంలో ప్రయోగ రూపంలో తిలకించి ఉత్తమమైన మొదటి బహుమతి వెంకటాపూర్ మాడ్రన్ విలేజి, రెండవ బహుమతి అక్వాటిక్ ప్లాంటేషన్, మూడవ బహుమతి ట్రాఫిక్ నియంత్రణ ప్రదర్శనలను నిర్వహించడం జరిగింది. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో న్యాయ నిర్ణేతలుగా మెరుకూరి ఐలయ్య, రామిడి క్రిషా ్ణరెడ్డి, జంగిలి రవి, గంద్రకోట కుమార స్వామి, రాయనబోయిన వినోద్ కుమార్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ జహీద్ రేష్మ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు లలిత, శ్వేత, కవిత, రజిత, అర్షియ, దివ్య, మధూకర్, సుధాకర్, క్రాంతి కుమార్ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖోఖోలో రాజేశ్వరి ప్రతిభ

కేసముద్రం, నవంబర్ 21, ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొన్న కేసముద్రం విలేజి ఉన్నతపాఠశాల విద్యార్థిని జి రాజేశ్వరి తన ప్రతిభను ప్రదర్శించి ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. అండర్ 14 విభాగంలో ఖోఖో పోటీల్లో జిల్లాస్థాయిలో ప్రతిభ ప్రదర్శించి రాష్ట్రస్థాయికి ఎంపికైన రాజేశ్వరి ఈనెల 15 నుండి మూడు రోజుల పాటు మెదక్ జిల్లా తూప్రాన్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొందని, ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి రాజేశ్వరి ద్వితీయస్థానం సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయసిబ్బంది పాఠశాల పిఇటి రామన్నను, రాజేశ్వరిని అభినందించారు.

## మృతి చెందిన తిరుపతికి విప్లవ జోహార్లు

భూపాలపల్లి, నవంబర్21, ప్రభాతవార్త



ప్రమాదంలో అమరుడైన తోకల తిరుపతికి విప్లవ జోహార్లు అర్పిస్తున్నట్లు తెలంగాణ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి చంద్రగిరి శంకర్ వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మంచిర్యాల జిల్లా నాయకుడు తోకల తిరుపతి ప్రమాదంలో అమరుడయినందున ఆయన కుటుంబానికి విప్లవ జోహార్లు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని, మంచిర్యాల జిల్లాలో విప్లవోద్యమంలో పనిచేసిన తిరుపతి కార్మికులను సంఘటితం చేస్తూ ఉద్యమాలలో భాగస్వాములను చేసారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనకు, నూతన ప్రజాస్వామిక విప్లవంను ముందుకు తీసుకుపోవటానికి కట్టుబడి ఉంటామని ప్రకటించారు.

## బీరన్న గుడి నిర్మాణానికి విరాళం

భూపాలపల్లి (మొగుళ్ళపల్లి), నవంబర్ 21, ప్రభాతవార్త



మండల కేంద్రంలో బీరన్న గుడి నిర్మాణానికి గ్రామానికి చెందిన ఎర్రబెల్లి జనార్ధన్ రావు స్మారకార్థం వారి సతీమణి ఎర్రబెల్లి భారతీ, సోదరులు మాజీ ఎంపిటిసి ఎర్రబెల్లి వనిత పున్నం చందర్ రావు,ఎర్రబెల్లి కోటేశ్వరావుల కుటుంభ సభ్యులు రూ.లక్ష నూట పదహారు వేల రూపాయల విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటికి మంగళవారం అందజేశారు.కార్యక్రమంలో గోల్ల,కురుమ సంఘం నాయకులు ఆకుల వీరన్న,యాదండ్ల యొండయ్య,భాషిక కుమార స్వామి,బోయిని రవి,బోయిని తిరుపతి,బండారి మల్లేషం,కోడారి శ్రీనివాస్.ఉడుత కుమార స్వామి,తదితరులు పాల్గోన్నారు.

## సమిష్టి కృషితో భారీ మెజార్టీ తేవాలి

పెద్దవంగర,నవంబర్21,ప్రభాతవార్త



నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషితో పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ మెజార్టీ తేవాలని ఆరోగ్యశ్రీట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్.సుధాకర్‌రావు అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని గంట్లకుంట, కాన్వాయిగూడెం గ్రామాల కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకుర్తిలో సిఎం కేసిఆర్ సహకారంతో ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎన్నో అభివృద్ధి పనులు చేశారన్నారు. ఆరోగ్యశ్రీ విషయంలో గుండె, లివర్ ఎంత పెద్ద సమస్య వచ్చినా కూడా ఆరోగ్యశ్రీ ఆసుపత్రికి వెళ్లి వాట్సప్ ద్వారా సమాచారం అందించినా ఒక గంటలో వైద్యం చేయించే బాధ్యత నాది అని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సోమేశ్వర్‌రావు, మండలపార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, జెడ్పిటిసి సుధీర్‌రెడ్డి, జ్ఞానేశ్వరచారి, ఆరుట్ల వెంకటరెడ్డి, సర్పంచ్ శోభాప్రసాద్‌రావు, ఎంపిటిసి సబితవెంకన్న, ముజిబుద్దిన్, చిరంజీవి, కృష్ణ, సంజయ్, సోమన్ననాయక్ తదితరులు పాల్గొన్నారు


## విద్యార్థులకు గవర్నర్ కార్యాలయం నుండి లేఖ

కేసముద్రం రూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త



మండలంలోని నర్సింహులగూడెం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొడిపాక రమేష్ ఇటీవల విద్యార్థులతో పరిసరాల విజ్ఞానశాస్త్ర బోధనలో భాగంగా భావ ప్రసార నైపుణ్యాల పెంపుకోసం దీపావళి పర్వదినం సందర్భంగా 3, 5 తరగతుల విద్యార్థులతో రాష్ట్రపతికి, గవర్నర్‌కు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టుకార్డులు పంపించారు. ఇందుకు గాను రాష్ట్ర గవర్నర్ తిరిగి విద్యార్థులందరికి శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని గవర్నర్ సంతకంతో కూడిన లెటర్‌ను పాఠశాలకు పంపించారు. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్, సహా ఉపాధ్యాయుడు ప్రభాకర్‌లు గవర్నర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు



**కేసముద్రం రూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త**

మండలంలోని బిచ్చనాయక్‌తండాకు చెందిన సర్పంచ్ గుగులోతు రాములు, ఉపసర్పంచ్ బానోత్ వీరన్నలతో పాటు మరికొంత మంది నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు సమక్షంలో దనసరి ఎంపిటిసి బాలునాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటిలకు ఆకర్షితులమై కాంగ్రెస్‌లో చేరినట్లు వారు తెలిపారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో బాధావత్ మంగిలాల్, బానోత్‌రెడ్డి, శ్రీను, హెచు, శంకర్, రమేష్, యాకుబ్, బాషా, శంకర్, రాము, ప్రభాకర్, నరేష్, సందీప్, సీతారాంలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు యాదవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్‌రెడ్డి, ఇనుగుర్తి మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్, దన్నసరి ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న, అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా చిట్టెకు భాధ్యతలు



**గూడూరు, నవంబర్ 21, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ గూడూరు మండల శాఖ అధ్యక్షుడిగా మండలంలోని బొల్లెపెల్లి గ్రామానికి చెందిన చిట్టె వెంకటేశ్వర్లుకు భాధ్యతలు అప్పగించారు. ఈమేరకు మంగళవారం మానుకోట కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి ఈ నియామక ఉత్తర్వులను వెంకటేశ్వర్లుకు అందజేసారు. కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడిగా ఉన్న నూనావత్ రమేష్‌నాయక్‌ను పార్టీ క్రమశిక్షణ చర్యల్లో భాగంగా రెండు రోజుల క్రితం పార్టీ నుండి బహిష్కరించిన విషయం తెలిసిందే. కాగా ప్రస్తుతం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న చిట్టె వెంకటేశ్వర్లును ఆ పదవిలో ఇంచార్జిగా నియమిస్తూ డిసిసి చర్యలు చేపట్టింది. కాగా మండలాధ్యక్షుడిగా భాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లుకు మండలానికి చెందిన ఆ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

# చంద్రబాబు నాయుడుకు ఏపీ హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు

## పట్ల హర్షం వ్యక్తం చేసిన వేమూరి

**మునగాల ప్రభాతవార్త:**

ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ కేసులో బ్యాంకు ఖాతాలకు నిధులు మళ్లించారని ఏపీ మాజీ సీఎం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై కేసు నమోదు చేసి 370 కోట్ల నిధులను షెల్ కంపెనీలకు మళ్లించి అక్రమాలకు పాల్పడ్డారని కేసు నమోదు చేసి 22 నెలల తర్వాత ఆయనను నిందితుడిగా చేర్చి రిమాండ్ విధించి 53 రోజులు జైల్లో ఉంచి రాజకీయంగా లబ్ధిపొందాలలని చేసిన ప్రయత్నం బెడిసి కొట్టిందని మండల పరిధిలోని నరసింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వేమూరి సత్యనారాయణ మండల కేంద్రలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు అరెస్టు అయిన సందర్భం నుంచి రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు పార్టీలకు రాజకీయాలకు అతీతంగా ఆయనకు మద్దతునిస్తూ, చంద్రబాబు నాయుడు ఎలాంటి తప్పు చేయరని కడిగిన ముత్యంలా బయటకు వస్తారని, ఎన్నో నిరసన దీక్షలు, పూజలు, ప్రార్ధనలు చేశారని, ప్రజలందరి దీవెనలతో భగవంతుడి ఆశీస్సులతో ఏపీ హైకోర్టు సిఐడి అధికారులు చంద్రబాబు నాయుడు తప్పు చేశారని నేటికీ ఎలాంటి ప్రాథమిక ఆధారాలు సేకరించలేకపోయిందని, నిధులు దుర్వినియోగం అయినట్లు ఎలాంటి ఆధారాలు లేవని తెదేపా ఖాతాలోకి నిధులు చేరాయినందుకు ఎలాంటి స్పష్టమైన ఆధారాలు సిఐడి వద్ద లేవని భావించి హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.




## బహిరంగసభ ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి



**గూడూరు, నవంబర్ 21, ప్రభాతవార్త**

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 25న గూడూరులో జరగనున్న రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు బహిరంగసభ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ మంగళవారం పరిశీలించారు. సభ నిర్వహించే స్థలాన్ని, హెలీప్యాడ్ ఏర్పాటు స్థలాన్ని మంత్రి స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేసారు. మంత్రి వెంట పార్టీ రాష్ట్ర కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి, బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ బిందు, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు కాసింతో పాటు పలువురు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక



***చిట్యాల, నవంబర్ 21, ప్రభాతవార్త***

జిల్లాస్థాయి హాకీ పోటీలకు చిట్యాలలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి ఒర్సు జనార్ధన్ ఎంపికయ్యారు. ఈమేరకు నల్లగొండ పట్టణంలోని మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన పోటీలలో జనార్ధన్ జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనాడు. ఈసందర్భంగా జనార్ధన్‌ను పాఠశాల డైరెక్టర్ శ్రీధర్, ప్రిన్సిపల్‌లు అభినందించారు.

# అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం

**అనంతగిరి ప్రభాతవార్త:**

తెలంగాణ శబరిమలగా విరజిల్లుతున్న అనంతగిరి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప సన్నిధిలో సోమవారం నుండి 48 రోజుల పాటు భక్తులకు అందించే నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం 30వ రోజు నిర్విఘ్నం కొనసాగింది. మంగళవారం దాతలుగా హైదరాబాద్ వాస్తవ్యులు కొండపల్లి రంగారావు, ధర్మపత్ని వాసంతిలు వ్యవహరించారు. సుమారుగా 130 మంది అయ్యప్పలు స్వామి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, వల్లాపురపు కాంతారవు, యరసాని రవి, డేగ హనుమంతు, మేకల వినయ్, కొత్తపల్లి సాయి, అయ్యప్ప స్వామి దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# సార్వత్రిక ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలి

## అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

*వరంగల్ క్రైం నవంబర్ 21 ప్రభాతవార్త:*

ఈ నెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ఎలాంటి సంఘటన జరగకుండా సజావుగా నిర్వమించడమే మన ప్రధాన లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. తెలంగాణ శాసనసభ ఎన్నికల బందోబస్తు విధులకై వచ్చిన కేంద్ర సాయుధ పారా మిలిటరీ పోలీసు అధికారులతో మంగళవారం పోలీస్ కమిష నరేట్ కార్యాలయములో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో ముందుగా వరంగల్ చారితాత్మక చరిత్ర ఇక్కడి ప్రజల జీవనవిధానంతో పాటు, ఇక్కడి భౌగోళిక అంశాలపై పోలీస్ కమిషనర్ కేంద్ర సాయుధ పారా మిలిటరీ పోలీసు అధికారులకు తెలియజేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాతుడూ దేశాభివృద్ధి జరగాలంటే ఎన్నికల నిర్వహణ తప్పనిసరిగా వుండాలి. ప్రజా



స్వామ్యంలో ఎన్నికలను పూర్తిగా విజయ వంతంగా నిర్వహించడంపై మనందరి పై బాధ్యత వుందని అన్నారు. ఎన్నికల తేది మరింత సమే పిస్తున్న వేళ సాయుధ బలగాలు ఇరువై నాలుగు గంటలు అప్రమత్తంగా విధులు నిర్వహిచాల్సి వుంటుందని. ముఖ్యంగా ఓటర్లు తమ ఓటు హక్కును ధైర్యంగా వినియోగించూ కునేందుకు అవసరమైన వాతవరణంపై ఏర్పాటు చేయడంతో పాటు వారిలో మనోధైర్యాన్ని కలిగించా ల్సిన బాధ్యత మనపై వుందని అన్నారు. గతంలో ఇక్కడ నక్సల్స్ కథలికలు ఉండేవని ఇది దృష్టిలో వుంచుకోని భద్రత సిబ్బంది అప్రత్తంగా వుంటూ తమకు అప్పగించిన విధులు తుచ తప్పకుండా నిర్వహించాలని



అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కేంద్ర బలగాలు రానున్నాయని, అలాగే అందరూ మరింత సమర్థవంతంగా విధులు నిర్వ హించేందుకు స్థానిక పోలీ సులు, ప్రజల సహ కారం వుంటు ందని తెలియజేసారు. ఈ సమా వేశంలో ఎన్నికల పరిశీలకుడు సుజిత్ కుమార్, సరిహద్దు భద్రత విభాగం కమాండెంట్ ముఖేష్‌కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపిలు జితేందర్ రెడ్డి, రమేష్‌కుమార్, ఆర్మ్యాడ్ రిజర్వ్ ఏసిపి నాగయ్య, కమ్యూనికేషన్ ఇన్స్‌స్పెక్టర్ రమేష్ ఇతర కేంద్ర బలగాల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో కలుపాలి

మొదటి పేజి తరువాయి :

పెంచుతామని, ఆసరా పెన్షన్‌లను దశలవారిగా రూ.5వేలు ఇస్తామని, అర్హత కలిగిన ప్రతి మహిళకు రూ.3వేల పెన్షన్ ఇస్తామన్నారు. ప్రజల నాడి తెలిసిన ప్రజా నాయకుడు రెడ్యా అని కొని యాడారు. మాట తప్పేది లేదని మడబ తిప్పేది లేదని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడం ఆయన నైజాం అన్నారు. రెడ్యానాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపిస్తే ఆయన హోదాను పెంచు తానని తెలిపారు. ఈ సభలో రాష్ట్ర గిరిజన, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్, మాను కోట ఎంపి మాలోతు కవిత, ఎమ్మెల్యే






శంకర్ నాయక్, బిఆర్ఎస్ రాష్ట ప్రధాన కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు రామ సహాయం సత్య నారాయణరెడ్డి, ఏడు మండలాల జెడ్పిటిసిలు, ఎంపి పిలు, సర్పంచ్‌లు, నాయ కులు, మున్సిపల్ చైర్‌పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని విధాల అండగా ఉంటా..

## - ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

*పరకాల, నవంబర్ 21, ప్రభాతవార్త*

ముస్లిం మైనార్టీలకు అన్ని విధాల ఉంటానని బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ముస్లింలను ప్రభుత్వం అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తుందని అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎంఎన్ఆర్ గార్డెన్‌లో జరిగిన మైనార్టీ ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర హోంమంత్రి మహమ్మద్ అలీతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో బాలికల మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాల ఏర్పాటుతో పాటు ఈద్గా అభివృద్ధికి నిధులు వెచ్చించామని పేర్కొన్నారు. పట్టణంలో షాదీ ఖానా నిర్మిస్తున్నామని చెప్పారు. గతంలో పరిపాలించిన పార్టీలు ముస్లింలను కేవలం ఓటు బ్యాంక్‌గానే చూశాయని స్వాతంత్ర్యం వచ్చి ఆరు దశాబ్ధాలు దాటిఆ మైనారిటీల బతుకులు మారలేదని వెలుగులు



కానరా లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసిఆర్ ప్రభుత్వం మైనారిటీల అభ్యున్నతికి అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్ర మాలు అమలు చేశామని, షాదీ ముబారక్, మైనారీ గురు కులాలు, ఓవర్సీస్, స్కాలర్‌షిప్‌లు, ఇమామ్, మౌజ న్‌కు గౌరవవేతం, హజ్ యాత్రి కులకు ఏర్పాట్లు, పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణలాంటి అనేక కార్యక్రమాలు మైనార్టీల ప్రగతికి మైలు రాయిగా నిలిచాయని, ఎన్నికల్లో ఇచ్చినవేగాక ఇవ్వని హామీలు సైతం అమలు చేస్తూ మైనార్టీ జీవితాల్లో వెలుగు నింపుతున్నదని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మైనారిటీల కోసం ప్రత్యేకంగా 206 గురుకులాలు ఏర్పాటు చేసిందన్నారు. నిరుపేద మైనారిటీ విద్యార్థులు విదేశాల్లో చదువుకోవడానికి ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకి కింద ఒక్కో మైనారిటీ విద్యార్థికి రూ.20లక్షలకు పైగా ఇస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతగా ఎన్నికల విధులు నిర్వహించాలి

*మరిపెడ, నవంబర్21,ప్రభాతవార్త*



త్వరలో జరుగనున్న ఎన్ని కల్లో అధికారులు పోలింగ్ విధులపై పూర్తిగా అవగాహన పొంది తేనే సమర్ధవంతంగా చేపట్ట గలుగు తామని జిల్లా ఎన్నికల అధకారి, కలెక్టర్ శశాంక అన్నారు. మంగళవారం ఎన్నికల్లో పోలింగ్ విధుల నిర్వహణకు ఏర్పాటు చేసిన శిక్షణా తరగతులను పరిశీలించేందుకు డోర్నకల్ నియోజకవర్గానికి సంబంధించి మరిపెడలోని మోడల్ జూనియర్ కళాశాలను, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శిక్షణ తరగతులలో జనరల్ అబ్జర్వర్ ఇరా సింఘాల్‌తో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పాల్గొని కార్యక్రమ నిర్వహణ తీరుతెన్నులను నోడల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రెండవ ఎన్నికల పోలింగ్ శిక్షణా తరగతులలో పాల్గొని అనుమానాలను నివృత్తి చేశారు. ఎన్నికలలో పోలింగ్ విధులను బాధ్యతతో చేపట్టాలని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ విధులలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది వారి పోస్టల్ బ్యాలెట్‌ను నియోజకవర్గాల వారిగా రిటర్నింగ్ అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. అనుమానాలు ఉంటే తెలుపాలని, అధైర్యపడరాదని తెలియని వారు ఒకటికి రెండు సార్లు అడిగి తెలుసుకోవాలని, పొరపాట్లు మాత్రం చేయరాదని సమర్ధవంతంగా పనిచేస్తామని నమ్మకం అధికారులకు కల్పించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాల్లో రిటర్నింగ్ అధికారి అలివేలు, సిపిఓ సుబ్బారావు, విద్యాశాఖ అధికారి రామారావు, నోడల్ అధికారులు సూర్యనారాయణ, తహాశీల్దార్లు, సెక్టోరియల్ అధికారులు, ప్రొసైడింగ్, సహాయ ప్రొసైడింగ్ అధికారులు, రెవిన్యూ, ఇతర శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

## - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*



అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరిగే విధంగా కట్టుదిట్టమన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర స్థాయి ఉన్నతస్థాయి, అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరుగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎఙ్నకల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్‌కు అతస్యవసర సేవలు కింద విధులు నిర్వహించే ఓటర్లు తమ ఓటు హక్కు ముందస్తుగా వినియోగించుకునేందుకు ఎన్నికల కమీషన్ అవకాశం కల్పించిందని, దరఖాస్తు చేసుకున్న ఓటర్ల కోసం రిటర్నింగ్ అధికారి కార్యాల యంలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పోటి చేసే అభ్యర్థులకు తప్పనిసరిగా ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల జాబితా వివరాలను అందజే యాల న్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సిక్తపట్నాయక్, అడీషనల్ కలెక్టర్ మహేందర్‌జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధశుక్ల, జడ్పిసీఈవో వెంకటేశ్వర్లు, అధికారులు సురేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# హోమ్ ఓటింగ్ విధానంతో తమ ఓటును వినియోగించుకోవాలి

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



12డీ ఫారం ద్వారా దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు ఎనభై ఏళ్ల వయసు పైబడిన వృద్ధులు హోమ్ ఓటింగ్ విధానం ద్వారా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. మంగళవారం ఎన్ని కలలో భాగంగా ఈ నెల 30వ తేదిన పోలింగ్ కేంద్రాకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకోలేని ఫారం ఫారం 12 డీ ద్వారా దరఖాస్తు చేసుకొని పోస్టల్ బ్యాలెట్ విధానంలో తమ ఇంటి వద్దనే ఓటు వేసేందుకు ఎలక్షన్ కమీషన్ హోమ్ ఓటింగ్ సదుపాయాన్ని కల్పించింది. ఇందులో భాగంగా జిల్లాలోని రెండు నియోజకవర్గాలైన వరంగల్ పశ్చిమ, పరకాలలో హోమ్ ఓటింగ్‌ను అధికారులు చేపట్టారు. ఇందుకు సంబంధించి అధికారులు పూర్తి ఏర్పాట్లను చేయాలని కలెక్టర్ సూచించారు.